/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | శనివారం • 18-2-2023 • సంపుటి:7 • సంచిక:44 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

మాఘమాసం, శనివారం, తిథి: త్రయోదశి, రా.8.02 వరకు, నక్షత్రం: ఉత్తరాషాఢ, సా.5.42 వరకు, వర్జ్యం: రా.9.12-10.36 వరకు, దుర్ముహూర్తం: మ.12.07 నుంచి 12.53 వరకు, రాహుకాలం: ఉ.9.37-ఉ.11.03 వరకు

## కీలక ఆధారాలు లభ్యం..

### బీబీసీ కార్యాలయాల్లో సర్వేపై సీబీడీటీ వెల్లడి




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బీబీసీ) కార్యాలయాల్లో ఐటీ అధికారులు జరిపిన సర్వేలో కీలక ఆధారాలు లభ్యమయ్యాయని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు వెల్లడించింది. ప్రైసింగ్ డాక్యుమెంటేషన్ బదిలీకి సంబంధించి వ్యత్యాసాలు, అవకతవకలు జరిగినట్లు ఐటీ అధికారులు గుర్తించారని పేర్కొంది. పన్ను చెల్లింపు అంశంలోనూ అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలిపింది. ఢిల్లీ, ముంబయిలోని బీబీసీ కార్యాలయాల్లో దాదాపు 10 మందికిపైగా ఐటీ అధికారులు 60 గంటల పాటు సర్వే నిర్వహించిన సంగతి ..మిగతా 2లో

## వారికి ఓటేసే హక్కు లేదు..

సుప్రీంకోర్టులో ఆప్‌కు భారీ విజయం

ఢిల్లీ మేయర్ ఎన్నికకు లైన్ క్లియర్

2




## 'అదానీ'పై మేమే కమిటీ నియమిస్తాం



### సీజేఐ డీవై చంద్రచూడ్

### కేంద్రం సీల్డ్ కవర్‌లో ఇచ్చిన సూచనలు తిరస్కరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం విషయంలో కేంద్రం సమర్పించిన సీల్డ్ కవర్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. సీల్డ్ కవర్‌లో కేంద్రం ఇచ్చిన సూచనలను ఒప్పుకోబోమని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని అత్యున్నత ధర్మాసనం స్పష్టం చేసింది. కేసు విచారణ పూర్తి పారదర్శకత ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పింది. ఈ వ్యవహారంలో తామే ఒక కమిటీని నియమిస్తామని చెబుతూ తీర్పును వాయిదా వేసింది. అదానీ- ..మిగతా 2లో


## శివసేన పేరు, పార్టీ గుర్తు ఏక్ నాథ్ షిండే వర్గానివే..




### స్పష్టం చేసిన ఎన్నికల సంఘం

ముంబయి, ఫిబ్రవరి 17: మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. శివసేన పార్టీ పేరు, ఎన్నికల గుర్తు 'విల్లు బాణం' సీఎం ఏక్ నాథ్ షిండే వర్గానికే చెందుతాయని భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రకటించింది. దీంతో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లు అయింది. గతేడాది శివసేనలో ఏక్ నాథ్ షిండే వర్గం తిరుగుబాటు చేశారు. మెజారిటీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏక్ నాథ్ షిండేకు మద్దతు తెలపడంతో కాంగ్రెస్-శివసేన-ఎన్సీపీల కూటమి మహావికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలింది. ఆ తరువాత ఏక్ నాథ్ షిండే, బీజేపీతో కలిసి మహారాష్ట్రలో ..మిగతా 2లో

## ప్రతిపక్షం గొంతు వినిపిస్తే ఉలిక్కిపాటు ఎందుకు?



### పోలీసులు రోడ్డుపై బైఠాయించడం వైసీపీ పాలనలోనే చూస్తున్నాం

### జనసేన అధినేత పవన్‌కల్యాణ్

అమరావతి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): రాష్ట్రంలో ప్రతిపక్షం గొంతు వినిపిస్తే ఉలిక్కిపాటు ఎందుకు? వైకాపా ప్రభుత్వానికి ప్రజాస్వామ్యం, వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటన లాంటి మాటలకు అర్థం తెలుసా? ఈ పాలకులకు రాజ్యాంగ విలువలపై ఏ మాత్రం ..మిగతా 2లో

### మంచిమాట

ఒక వ్యక్తి ఉన్నతమైన స్థితిలో ఉన్నాడంటే అతడు ఎన్నో కఠిన పరీక్షలను ఎదుర్కొని నిలిచాడని అర్థం.

శుభోదయం

## పోలీసుల తీరు దారుణం



ఎన్నో అవమానాలు భరించా. ఇంకా భరిస్తా మీ కోసం. ఈరోజు అనపర్తికి వస్తానంటే ముందుగా అనుమతి ఇచ్చారు. పోలీసులు ఇచ్చిన ఆర్డర్ కాపీ కూడా నాచేతిలోనే ఉంది. జగ్గంపేట, పెద్దాపురం వెళ్తే పోలీసులు సహకరించారు. ఖబడ్దార్ గ్రావెల్ సూర్యనారాయణ. నాతో పెట్టుకుంటున్నావ్.. జాగ్రత్తగా ఉండు. తమాషా అనుకోవద్దు. నేను తమాషా రాజకీయాలు చేయట్లేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడుతున్నా..

మీరు చేసే పనులు చూసి యూనిఫామ్ సిగ్గుపడుతుంది

నేటి నుంచి సహాయనిరాకరణ చేస్తున్నా

అక్రమాలకు పాల్పడ్డ పోలీసులను వదిలేది లేదు

అధికారంలోకొచ్చాక సమీక్ష చేసి జైల్లో పెట్టిస్తా

సీఎం పదవి కోసం కాదు.. ప్రజల కోసమే నా పోరాటం

సైకో సీఎం పోలీసులనూ సైకోల్లా మారుస్తున్నాడు

నేను కూడా పారిపోతే మిమ్మల్ని చంపినా దిక్కులేదు

అడ్డంకులు దాటి కాలినడకన అనపర్తికి..

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అనపర్తి, ఫిబ్రవరి 5 (మనం న్యూస్): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తూర్పుగోదావరి జిల్లా చివరిరోజు పర్యటనలో పోలీసుల ఆంక్షలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. అనపర్తి దేవిచౌక్‌లో బహిరంగ సభకు నిన్న అనుమతి ఇచ్చిన పోలీసులు.. తీరా ఏర్పాట్లు చేసుకున్నాక అనుమతిలేదన్నారు. చంద్రబాబును అనపర్తి రానీయకుండా పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు. సామర్లకోటపర్యటన ముగించుకుని అనపర్తి బయల్దేరిన చంద్రబాబును బలభద్రపురం ..మిగతా 2లో



## ప్రధాని మోదీపై జార్జ్ సోరోస్ సంచలన వ్యాఖ్యలు



అదానీ వ్యవహారంపై మౌనంగా ఉంటున్నారు

విదేశీ మదుపర్ల ప్రశ్నలకు జవాబు చెప్పాలి

అతనో ఆర్థిక నేరగాడు..

ఆ బిలియనీర్ వ్యాఖ్యలు భారత్‌పై దాడే..

మన ప్రజాస్వామ్యంపై దాడికి విదేశీ శక్తుల కుట్రలు

కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ నివేదిక దేశ రాజకీయాలను కుదిపేస్తున్న వేళ.. అమెరికాకు చెందిన బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జ్ సోరోస్ భారత ప్రధాని ..మిగతా 2లో

వివరాలు 2



## ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి లోపం ఉండకూడదు

## ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వం



### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

భువనేశ్వర్, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): ఏ రాష్ట్రానికీ కొత్తగా ప్రత్యేక కేటగిరీ హోదా ఉండదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తేల్చి చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె ఈ విషయాన్ని స్పష్టంచేశారు. ఒడిశాకు ప్రత్యేక కేటగిరీ హోదా ఇవ్వాలంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరోసారి డిమాండు వస్తోన్న నేపథ్యంలో ఆమె స్పందించారు. ఇకపై ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఉండదని గతంలోనే ఆర్థిక సంఘం స్పష్టంచేసిందని తెలిపారు. ఇటీవల పార్లమెంట్‌లో తాను ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్-2023-24లో ..మిగతా 2లో

## పదవులున్నాయని అహంకారం వద్దు..

ప్రజలు సాగనంపడం ఖాయం

జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

మంత్రి అంబటిని నిలదీసిన గంగమ్మకు రూ.5 లక్షల సహాయం



అమరావతి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): పదవుల్లో ఉన్నామని అహంకారంతో ఉంటే.. ఎన్నికల్లో ప్రజలు సాగనంపడం ఖాయం అని హెచ్చరించారు జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్.. జనసేన కార్యాలయంలో సత్తెనపల్లి గంగమ్మకు ఆర్థిక సాయం అందించిన నాదెండ్ల మనోహర్.. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబుపై ..మిగతా 2లో

## ఓటమి కాదు.. ఉనికినే కోల్పోయే స్థితిలో టీడీపీ

### ఎంపీ విజయసాయిరెడ్డి

విజయవాడ, ఫిబ్రవరి 17 (మనం బ్యూరో): ప్రజల మద్దత్తు కూడగట్టుకొని వారి మద్దతుతో జరగాల్సిన ఎన్నికల యుద్ధాన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం స్టూడియోలు, ఓటీటీ ప్లాట్ ఫాంలు, పత్రికల ముందు చేస్తోందని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. ప్రత్యర్థితో ముఖాముఖి కాకుండా మదిలో ఊహించుకొని నీడలతో చేసే పోరులో ఓటమి మాట దేవుడెరుగు ఉనికినే కోల్పోతారన్నారు. వివిఐఎల్ ప్రోగ్రాం విద్యార్థులకు అద్భుత అవకాశం వివిఐఎల్ (విప్రో వర్క్ ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్) ప్రోగ్రాం రాష్ట్ర విద్యార్థులకు అద్భుత అవకాశమని ..మిగతా 2లో




## శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం

SRISAILA DEVASTHANAM

2023 మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు

ప్రకటన ముఖ్య కార్యక్రమాలు




| | | |
|---|---|---|
| 18.02.2023 మహాశివరాత్రి | సాయంత్రం : 5.30 గం.లకు | ప్రభోత్సవం 18.02.2023 |
| | రాత్రి : 7 గం.లకు | నంది వాహన సేవ |
| | రాత్రి : 10.00 గం.ల నుండి | శ్రీస్వామివారికి లింగోద్భవ కాల మహాన్యాసపూర్వ ఏకాదశ రుద్రాభిషేకం పాగాలంకరణ |
| | రాత్రి : 12.00 గం.లకు | కల్యాణ మహోత్సవం |
| 19.02.2023 | సాయంత్రం : 5.00 గం.లకు | రథోత్సవం |
| | రాత్రి : 8.00 గం.లకు | తెప్పోత్సవము |
| 20.02.2023 | ఉదయం : గం.10.00లకు | పూర్ణాహుతి, కలశోద్వాసన, అవబృథం, త్రిశూల స్నానం వసంతోత్సవం |
| | సాయంత్రం : గం.6.00లకు | సదస్యం, నాగవల్లి, ఆస్థానసేవ |
| | రాత్రి : గం . 7.00 లకు | ధ్వజావరోహణ |
| 21.02.2023 | రాత్రి : గం. 7.00 లకు | అశ్వవాహన సేవ |
| | రాత్రి : గం. 8.00లకు | పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంత సేవ |









### శ్రీశైల పరోక్ష సేవ

శ్రీశైలానికి స్వయంగా విచ్చేయని భక్తుల సౌకర్యార్థం దేవస్థానం పరోక్ష సేవలను నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా పూజ రుసుము చెల్లించి భక్తులు తమ గోత్ర, నామాలతో ఆయా పూజాదికాలను జరిపించుకోవచ్చు.

### ఉదయాస్తమాన సేవ

ఆలయములో ఒక రోజు జరిపే సేవలన్నింటిలోనూ అనగా ప్రాత: కాలంలో ఆలయద్వారాలు తెరచినది మొదలు తిరిగి రాత్రి ఆలయ ద్వారాలు మూసేంత వరకు, సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు మొత్తం 14 సేవలలో భక్తులు పాల్గొనవచ్చు. సేవా రుసుము : 1,01,116/-లు

### ప్రదోషకాల సేవ

ప్రదోషకాలంలో (సాయంత్రం) ఆలయములో నిర్వహించే మహామంగళ హారతి పంచామృత అభిషేకం, కుంకుమార్చనలను భక్తులు జరిపించుకోవచ్చు.

సేవా రుసుము : 25,116/-లు

ఇతర వివరాలకు సందర్శించండి : www.srisailadevasthanam.org లేదా aptemples.ap.gov.in

రెడ్డివారి చక్రపాణిరెడ్డి
అధ్యక్షులు, ధర్మకర్తల మండలి

ఎస్. లవన్న
ఎం.ఏ.,బిఎడ్.ఎల్.ఎల్.బి
కార్య నిర్వహణాధికారి

## వారికి ఓటేసే హక్కు లేదు..

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలకు మార్గం సుగమం అయినట్లే కనిపిస్తోంది. తాజాగా సుప్రీంకోర్టులో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కు భారీ విజయం దక్కింది. మేయర్ ఎన్నికపై సుప్రీం కీలక తీర్పు వెల్లడించింది. లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన సభ్యులు ఓటేయరాని సుప్రీంకోర్టు శుక్రవారం వెల్లడించింది. మేయర్ ఎన్నికపై బీజేపీ, ఆప్ మధ్య ఉద్రిక్తత ఏర్పడింది. ఇప్పటికే మూడు సార్లు మేయర్ ఎన్నిక వాయిదా పడింది. లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన కౌన్సిలర్ల సహాయంతో మేయర్ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకోవాలని చూస్తోందని ఆప్ ఆరోపిస్తోంది. అయితే సుప్రీంకోర్టు ఎల్జీ నియమించిన సభ్యులు ఎన్నికల్లో ఓటేయవద్దని స్పష్టం చేసింది. లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా నియమించిన సభ్యులు మేయర్ ఎన్నికల్లో ఓటేసేందుకు ప్రయత్నించడంతో బీజేపీ, ఆప్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ కన్నా ఆప్ ఎక్కువ వార్డులను కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ 104 వార్డుల్లో విజయం సాధించగా.. ఆప్ 134 స్థానాల్లో విజయం సాధించింది. 15 ఏళ్ల తరువాత ఢిల్లీ నగర పీఠం నుంచి బీజేపీని గద్దె దించింది. మేయర్ ఎన్నిక తర్వాతే డిప్యూటీ మేయర్ ఎంపికకు సంబంధించి ఎన్నికలు నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. ముందుగా మేయర్ ఎన్నిక జరగాలని.. ఆ తరువాత జరిగే డిప్యూటీ మేయర్ ఎన్నికకు మేయర్ అధ్యక్షత వహిస్తారని సీజేఐ డీవై చంద్రచూడ్ అన్నారు. ''సుప్రీంకోర్టు తీర్పు ప్రజాస్వామ్య విజయం అని.. ఢిల్లీకి రెండున్నర నెలల తర్వాత మేయర్ పదవి దక్కేనుంది. లెఫ్టినెంట్ గవర్నర్, బీజేపీ కలిసి చట్టవిరుద్ధంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఎలా ప్రవర్తిస్తున్నాయో ఇప్పుడు రుజువైంది'' అని ఢిల్లీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు.

## కీలక ఆధారాలు లభ్యం..

(మొదటిపేజీ తరువాయి)

తెలిసిందే. మంగళవారం ఉదయం ప్రారంభమైన ఈ సర్వే గురువారం రాత్రి వరకూ కొనసాగింది. ఈ నేపథ్యంలో సీబీడీటీ తాజాగా ప్రకటన విడుదల చేసింది. 'కొన్ని సంస్థలు చూపిస్తున్న ఆదాయం, లాభాలు భారతదేశంలోని తమ కార్యకలాపాల స్థాయికి అనుగుణంగా లేవు' అంటూ సీబీడీటీ పరోక్షంగా బీబీసీ పేరును ప్రస్తావించింది. ఐటీ అధికారులు తాజాగా చేపట్టిన సర్వేలో ఉద్యోగుల వాంగ్మూలాలు, డిజిటల్ డాక్యుమెంట్ల ద్వారా కీలక ఆధారాలు సేకరించినట్లు వెల్లడించింది. అవసరాన్ని బట్టి మరిన్ని వివరాలు సేకరిస్తామని తెలిపింది. దానిని భారత్ తీవ్రంగా ఖండించింది. అదొక విద్వేషపూరిత చర్యగా అభివర్ణించింది. ఇదో ఒక ప్రచార కార్యక్రమం మాత్రమేనని, వారు ఎంచుకున్న కోణాన్ని ప్రచారం చేయడానికి మాత్రమే దీనిని రూపొందించారని కేంద్రం వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో బీబీసీ కార్యాలయాలపై ఐటీ దాడులు జరగడం, పన్ను చెల్లింపు విషయంలో అవకతవకలు చోటు చేసుకున్నాయని చెప్పడం చర్చనీయాంశంగా మారింది.

## 'అదానీ'పై మేమే కమిటీ నియమిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

హిండెన్ బర్గ్ వ్యవహారంపై దాఖలైన పలు పిటిషన్లపై ఇవాళ సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నర్సింహా, జస్టిస్ జేబీ పార్థీవాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ వివాదంపై ఈ నెల 13న తొలిసారి సుప్రీం కోర్టు విచారణ చేపట్టగా.. తాము దర్యాప్తు జరపాలని కోరుకుంటున్నట్లు కేంద్రం ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఈ వ్యవహారంపై ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి.. తద్వారా విచారణ జరిపించాలని కోరుకుంటున్నట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం సీల్డ్ కవర్‌లో నిపుణుల కమిటీ సభ్యుల పేర్లు, విధివిధానాలతో కూడిన ఓ నివేదికను కోర్టుకు అందించారు. కేంద్రం సమర్పించిన సీల్డ్ కవర్‌ను తాజాగా పరిశీలించిన ధర్మాసనం.. ప్రభుత్వ నివేదికను అంగీకరించడం లేదని స్పష్టం చేసింది. అదానీ గ్రూప్ షేర్ల పతనానికి దారి తీసిన హిండెన్ బర్గ్ నివేదికను పరిశీలించి డిపాజిట్ దారులకు నష్టం కలిగించకుండా సూచనలు చేసేందుకు తామే ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని ధర్మాసనం పేర్కొంది. కమిటీలో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం సీల్డ్ కవర్లో సూచించిన పేర్లనుగానీ, పిటిషనర్ల సూచనలను అంగీకరించబోమని తేల్చి చెప్పింది. పారదర్శకతతో విచారణ జరగాల్సి ఉన్నందున తామే నిపుణులను ఎంపిక చేసి కమిటీ నియమిస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వీలైనంత తొందరగా కమిటీ ఏర్పాటు చేయాలని ధర్మాసనాన్ని కేంద్రం కోరింది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం తెలిసిందే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. ఈ నివేదిక నేపథ్యంలో ఇటీవల అదానీ సంస్థకు చెందిన కంపెనీల షేర్లు భారీగా పతనమయ్యాయి.

## శివసేన పేరు, పార్టీ గుర్తు ఏక్ నాథ్ షిండే వర్గానివే..

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఏక్ నాథ్ షిండే సీఎంగా, దేవేంద్ర ఫడ్నవీస్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉంటే పార్టీ పేరు, ఎన్నికల గుర్తుపై ఏక్ నాథ్ షిండే వర్గం, ఉద్ధవ్ ఠాక్రే వర్గం గొడవలు పడుతున్నాయి. అయితే తాజాగా పార్టీ పేరు, ఎన్నికల గుర్తు ఏక్ నాథ్ షిండే వర్గానికే కేటాయిస్తున్నట్లు ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. శివసేన పార్టీ ప్రస్తుత రాజ్యాంగం అప్రజాస్వామికమని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎలాంటి ఎన్నికలు లేకుండా ప్రజాస్వామికంగా కోటరీకి చెందిన వ్యక్తులను ఆఫీస్ బేరర్లుగా నియమించడం దారుణమన్నారు. ఇలాంటి పార్టీ నిర్మాణాలు విశ్వాసాన్ని కలిగించడంలో విఫలమవుతున్నాయని పేర్కొంది. 2018లో శివసేన పార్టీ రాజ్యాంగాన్ని ఎన్నికల కమిషన్‌కు ఇవ్వలేదు. 1999లో అప్పటి శివసేన చీఫ్ బాలా సాహెబ్ ఠాక్రే తీసుకువచ్చిన రాజ్యాంగం ప్రజాస్వామ్య విలువలను ఉల్లంఘిస్తున్నట్లు ఎన్నికల సంఘం గుర్తించింది. 2019 ఎన్నికల్లో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 56 మంది శివసేన ఎమ్మెల్యేల్లో ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి 40 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎంపీల్లో 13 మంది ఏక్ నాథ్ షిండే వర్గానికే మద్దతు తెలుపుతున్నారు. ఎన్నికల సంఘం శుక్రవారం తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన ఓట్ల శాతాన్ని ఉదహరించింది. 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 55 మంది శివసేన అభ్యర్థులకు అనుకూలంగా ఏకనాథ్ షిండేకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలకు దాదాపు 76 శాతం ఓట్లు పోలయ్యాయని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇదే విధంగా ఉద్ధవ్ వర్గం ఎమ్మెల్యేలకు 23.5 శాతం ఓట్లు వచ్చాయని ఈసీ పేర్కొంది.

## ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వం..

(మొదటిపేజీ తరువాయి)

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులో భారీగా కోత విధించారన్న విమర్శలను కొట్టిపారేశారు. నరేగాకు నిధుల కేటాయింపులు తగ్గలేదని.. ఈ పథకం డిమాండ్ ఆధారితమైంది గనక అందుకనుగుణంగా నిధుల కేటాయింపులు పెంచుతూ చివరలో సవరణలు చేస్తున్నామన్నారు. గత ఏడెనిమిది బడ్జెట్లను సమీక్షిస్తే.. ఆ విషయం అర్థమవుతుందని చెప్పారు. బడ్జెట్లో నిధులు కేటాయించడం ఒక ఎత్తయితే.. క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించి డిమాండ్‌కు అనుగుణంగా సవరించడం మరో విధానమని వెల్లడించారు. అదానీ–హిండెన్‌బర్గ్ వ్యవహారంపై సెబీ దర్యాప్తుపై ఏమైనా అప్డేట్ ఉందా అని విలేకర్లు అడగ్గా.. ''సెబీ ఓ స్వతంత్ర రెగ్యులేటరీ సంస్థ. వాళ్లు ఏం గుర్తించినా.. ఎలాంటి సోదాలు చేసినా.. అది వారి వద్దే ఉంటుంది. ప్రతి అంశాన్నీ వారు ప్రభుత్వానికి నివేదించరు. ఈ అంశం కోర్టులో ఉంది. అందువల్ల దీనిపై వ్యాఖ్యానించడం సరికాదు'' అని నిర్మలమ్మ తెలిపారు.

# పోలీసుల తీరు దారుణం..

(మొదటిపేజీ తరువాయి)

దాటాక అడ్డగించారు. రోడ్డుకు అడ్డంగా బస్సును నిలిపారు. పోలీసులు కూడా రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఆగ్రహించిన చంద్రబాబు వాహనంపైకెక్కి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత కాలినడకన అనపర్తి బయల్దేరారు. లక్ష్మీనర్సాపురం వద్ద పోలీసులు మరో బస్సును రోడ్డుకు అడ్డంగా ఉంచారు. వాటన్నింటినీ లెక్క చేయని చంద్రబాబు.. సెల్‌ఫోన్ లైట్ వెలుతురులోనే ఏడు కి.మీ నడుచుకుంటూ అనపర్తి చేరుకన్నారు. పోలీసులకు సహాయ నిరాకరణ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ సందర్భంగా దేవీచౌక్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో టీడీపీ కార్యకర్తల సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే చంద్రబాబు ప్రసంగం కొనసాగించారు. ''ఎన్నో అవమానాలు భరించా. ఇంకా భరిస్తా మీ కోసం. ఈరోజు అనపర్తికి వస్తానంటే ముందుగా అనుమతి ఇచ్చారు. పోలీసులు ఇచ్చిన ఆర్డర్ కాపీ కూడా నాచేతిలోనే ఉంది. జగ్గంపేట, పెద్దాపురం వెళ్తే పోలీసులు సహకరించారు. అనపర్తికి వస్తే గ్రావెల్ సూర్యనారాయణ ఉన్నారు. ఖబడ్దార్ గ్రావెల్ సూర్యనారాయణ. నాతో పెట్టుకుంటున్నావ్.. జాగ్రత్తగా ఉండు. తమాషా అనుకోవద్దు. నేను తమాషా రాజకీయాలు చేయట్లేదు. రాష్ట్ర భవిష్యత్ కోసం పోరాడుతున్నా. ఆ సైకో చెప్పినట్లు వింటే తర్వాత మీరు (పోలీసులు) నా దగ్గరే పనిచేయాలి గుర్తుపెట్టుకోండి. మీరు చేసే పనులు చూసి ఆ యూనిఫామ్ సిగ్గుపడుతుంది. మీరంతా 22 ఏళ్లు నా దగ్గర పనిచేసేవాళ్లే గుర్తుపెట్టుకోండి. నేనేమీ సీఎం కావాలని నేను పాదయాత్ర చేయట్లేదు. ప్రజల కోసమే నా పోరాటం. భవిష్యత్ తరాల కోసమే నేను పనిచేస్తున్నా. నేను కూడా పారిపోతే ప్రజల్ని చంపినా దిక్కులేదు. అనపర్తి నుంచి పోలీసులకు సహాయ నిరాకరణ ప్రారంభించా'' అని చంద్రబాబు ప్రకటించారు. ''పోలీసుల తీరు సరిగా లేదు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలన్నీ సమీక్ష చేసి మిమ్మల్ని కూడా జైల్లో పెట్టిస్తా. అక్రమాలకు పాల్పడిన పోలీసులనూ వదిలిపెట్టను. నేను అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం ఇక్కడికి వచ్చా. జగన్ పాదయాత్రను మేం ఎప్పుడైనా అడ్డుకున్నామా? అప్పుడు లేని ఆంక్షలను ఇప్పుడెందుకు పెడుతున్నారు. మాజీ సీఎంపై పోలీసులు వ్యవహరించిన తీరు బాగాలేదు. నేను పాకిస్థాన్ నుంచి వచ్చానా? ఎందుకు అడ్డుకుంటున్నారు? టీడీపీ కార్యకర్తలను కొట్టడం పోలీసులకు మంచిది కాదు. ఈ సైకో సీఎం.. పోలీసుల మెడపై కత్తిపెట్టారు'' అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ దశలో చంద్రబాబు మాట్లాడుతుండగా జనసమూహంలోకి పోలీసులు ప్రవేశించారు. దాంతో చంద్రబాబు మండిపడ్డారు. నా మైక్ వద్దకు ఎవరూ రావొద్దు అంటూ హెచ్చరించారు. ఈ దశలో పోలీసులు టీడీపీ కార్యకర్తల మధ్య చిక్కుకుపోయారు. ఇది గమనించిన చంద్రబాబు... మీ మీదకు పురిగొల్పాలంటే నాకు ఒక్క నిమిషం చాలు... జాగ్రత్తగా ఉండండి... ఎంతమందిని అరెస్ట్ చేస్తారో చూస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. ఇక పోలీసులతో జరిగిన తోపులాటలో ఓ టీడీపీ కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. దాంతో, చంద్రబాబు మరింత ఆగ్రహం వెలిబుచ్చారు. పోలీసులు కొట్టడంతో టీడీపీ కార్యకర్తను ఆసుపత్రికి తరలించాల్సి వచ్చిందని అన్నారు. ఒక సైకో పోలీసులను కూడా సైకోలుగా మార్చేశాడని విమర్శించారు.

# ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి లోపం ఉండకూడదు

### నాణ్యత తప్పనిసరి
### లేఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి
### సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఇళ్ల నిర్మాణం, టిడ్కో ఇళ్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులు ఆయనకు ఇళ్ల నిర్మాణాలను వివరించారు. వర్షాలు తగ్గిన తర్వాత డిసెంబర్ నుంచి ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోందన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి నాణ్యతా లోపం లేకుండా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. స్టేజ్ కన్వెర్షన్ కూడా బాగా జరిగిందని వివరించారు. ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతను పరీక్షించేందుకు మొత్తంగా 36 ల్యాబ్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే మెటల్ నాణ్యతపై 285 పరీక్షలు, సిమెంటుపైన 34 పరీక్షలు, స్టీలుపై 84 పరీక్షలు, ఇటుకలపైన 95 టెస్టులు.. ఇలా పలురకాల పరీక్షలు నిర్వహించామన్నారు. ఎక్కడ లోపం వచ్చినా వెంటనే గుర్తించి నాణ్యతను పెంచుకునేందుకు ల్యాబ్స్ వినియోగపడుతున్నాయని అధికారులు వివరించారు. సొంత ఇల్లు అనేది పేదవాడి కల, ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి లోపం ఉండకూడదు. ఈ ల్యాబ్స్‌ను వినియోగించుకుని ఎప్పటికప్పుడు పరీక్షలను నిర్వహించి, పేదవాడికి అత్యంత నాణ్యమైన ఇంటిని అందించాలి. లే అవుట్లలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన తర్వాత, వాటి నిర్వహణ విషయంలో గ్రామ, వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషించాలి. లే అవుట్లు పూర్తవుతున్న కొద్దీ మౌలిక సదుపాయాలను ప్రాధాన్యతా క్రమంలో ఏర్పాటు చేసుకుంటూ ముందుకుసాగాలని ముఖ్యమంత్రి జగన్ సూచించారు. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం గణనీయంగా సహాయం అందించిందని సీఎం జగన్ తెలిపారు. ఈ మూడున్నర సంవత్సరాలలో ఇళ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, ఉచితంగా 300 అడుగులు ఇళ్లు, మిగిలిన కేటగిరీల లబ్ధిదారులకు తమవంతుగా చెల్లించిన వాటిపై సబ్సిడీ ఇవ్వడంతో పాటు, ఉచితంగా ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు చేసింది. అధికారులు అందించిన వివరాల ప్రకారం.. టిడ్కో ఇళ్ల కోసం గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన ఖర్చు రూ.8015 కోట్లు అయితే ఈ ప్రభుత్వం చేసిన ఖర్చు, పేదలకు కల్పించిన ప్రయోజనాలు విలువ మొత్తంగా రూ.20,745 కోట్లని సీఎం జగన్ స్పష్టం చేశారు. టిడ్కో ఇళ్ల నిర్మాణ ఖర్చు కింద, మౌలిక సదుపాయాలకోసం ఈ మూడున్నర సంవత్సరాల్లోనే రూ.8,734 కోట్లు ఖర్చుచేశామని, దీంతోపాటు 300 అడుగుల ఇళ్లను ఉచితంగా ఇవ్వడం వల్ల దాదాపు రూ.10,339 కోట్ల రూపాయల లబ్ధి పేదలకు జరిగిందని తెలిపారు. వీరు తమ వంతుగా చెల్లించాల్సిన డబ్బును పూర్తిగా మాఫీ చేయడమే కాకుండా, బ్యాంకుల నుంచి అప్పు తీసుకోవాల్సిన అవసరం లేకుండా, నెలా నెలా వాయిదాలు కట్టాల్సిన పనిలేకుండా పూర్తి ఉచితంగా ఆ ఇళ్లను అందిస్తున్నామన్నారు. మిగిలిన వారికి ఊరట కల్పించే చర్యల్లో భాగంగా 365, 430 చదరపు అడుగులు ఇళ్లకు లబ్ధిదారులకు తమ వంతుగా చెల్లించాల్సిన డబ్బులో కల్పించిన సబ్సిడీ కారణంగా రూ. 482 కోట్ల మేర లబ్ధి జరిగిందని, ఆ మేరకు ప్రభుత్వం ఆ భారాన్ని కూడా తీసుకుంటుందన్నారు. అలాగే రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా తొలగించి ఉచితంగా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయించడం ద్వారా మరో రూ.1200 కోట్ల భారాన్ని ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు జోగి రమేష్, ఆదిమూలపు సురేష్, ఏపీ స్టేట్ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ దవులూరి దొరబాబు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వైశ్రీలక్ష్మి, గృహ నిర్మాణశాఖ స్పెషల్ సీఎస్ అజయ్ జైన్, ఆర్థికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదిన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఓటమి కాదు.. ఉనికినే కోల్పోయే స్థితిలో టీడీపీ

(మొదటిపేజీ తరువాయి)

విజయసాయి రెడ్డి అన్నారు. 60 నెలల కాలపరిమితితో రూపొందించిన కోర్సు బీఎస్సీ, బీసీఏ అభ్యర్థులకు అద్భుత అవకాశమని ప్రతినెలా స్టైఫండ్ అందించడంతో పాటు బిట్స్ పిలానీ నుంచి ఎంటెక్ పొందే అవకాశం లభించనుందన్నారు. కనీసం 5 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగం లభిస్తుందని ఆయన అన్నారు. యూట్యూబ్ సీఈఓగా నియమితులైన నీల్ మోహన్‌కి అభినందనలు తెలియజేశారు. ప్రపంచ మల్టీనేషనల్ కార్పొరేట్ దిగ్గజ సంస్థలకు మరో ఇండియన్–అమెరికన్ సారథ్యం వహించడం గర్వకారణమని అన్నారు. ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, ఎడోబ్, ఐబీఎం, స్టార్ బక్ వంటి దిగ్గజ కంపెనీలకు ఇండియన్–అమెరికన్ సంతతికి చెందిన వ్యక్తులు అత్యున్నత స్థానంలో సేవలందిస్తున్నారని, యువతకు ప్రేరణ కలిగించడంతో వీరు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఇద్దరు హృద్రోగులకు విజయవతంగా గుండె మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించిన పూణేలోని ఏఐసీటీఎస్ వైద్యుల సేవలు గర్వకారణమన్నారు. ఈ సంస్థ అందించే అధునాతన వైద్య సదుపాయాలు సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు.

## ఉద్యోగులకే లెక్కలు తెలియకపోతే.. ప్రజలకేం చెబుతారు?

### ఏపీ ఐకాస అధ్యక్షుడు బొప్పరాజు

అమరావతి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమే అంటున్న ఆర్థిక శాఖ.. తమకు ఎందుకు లెక్కలు చెప్పడం లేదని ఏపీ ఐకాస అమరావతి అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లుప్రశ్నించారు. ఉద్యోగుల వేతనాలు సరైన సమయంలో జమ అవుతున్నాయో లేదో తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం 30శాతం పెంచాలని పీఆర్సీ కమిషన్ సిఫార్సు చేసినా రాష్ట్ర ప్రభుత్వం 23శాతం కూడా పెంచలేదు. గత ప్రభుత్వ హయాంలో వారికి 50 శాతం మేర వేతనాలు పెంచారు. ఉద్యోగులకే లెక్కలు తెలియకపోతే ప్రజలకేం చెబుతారు? ఎంత మొత్తాన్ని జమ చేస్తున్నారు? ఎంత వెనక్కి తీసుకుంటున్నారు? అనేది అర్థం కావడం లేదు. వీఆర్ఏ లాంటి చిన్న స్థాయి ఉద్యోగులకు కూడా డీఏ చెల్లించలేరా?'' అని బొప్పరాజు నిలదీశారు.

## పోలవరాన్ని చంద్రబాబు సర్వనాశనం చేశారు

### ప్రాజెక్టులపైనే కాదు, నీటి గురించి మాట్లాడే అర్హత కూడా చంద్రబాబుకు లేదు
### జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు

అమరావతి, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): ప్రాజెక్టుల గురించే కాదు.. అసలు నీటి గురించి మాట్లాడే అర్హత కూడా చంద్రబాబుకు లేదంటూ ఫైర్ అయ్యారు మంత్రి అంబటి రాంబాబు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఎంపీలు కోటగిరి, మార్గాని భరత్, పలువురు ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించిన ఆయన.. ప్రాజెక్టు పనులపై వివరించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. 1995లో ముఖ్య మంత్రి అయ్యి తర్వాతి కాలంలో 14 ఏళ్లు సీయంగా వున్న చంద్రబాబు ఎప్పుడైనా పోలవరం గురించి మాట్లాడారా..? అని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకి లేదన్న ఆయన.. ప్రాజెక్టుల గురించే కాదు, నీటి గురించి అసలు మాట్లాడే అర్హత లేదన్నారు. ఆయన పాలనలో వర్షాలు పడవు అంటూ ఎద్దేవా చేశారు. పోలవరంలో 72 శాతం పనులు పూర్తి చేశామని చంద్రబాబు అనడం పచ్చి అబద్ధం అని ఫైర్ అయ్యారు. ఇక, ప్రతి పక్షాలు, వైసీపీకి వ్యతిరేకంగా వున్నవారు అబద్ధాలు చెప్పి ప్రజలను నమ్మించాలని చూస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు అంబటి రాంబాబు.. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చంద్రబాబు సర్వ నాశనం చేశారని ఆరోపించిన ఆయన.. కాఫర్ డ్యామ్‌లు పూర్తి చేయకుండా డయా ఫ్రమ్ వాల్ కట్టడం తెలివి తక్కువ తనం అని మండిపడ్డారు.. అప్పట్లో దాని విలువ 4 వందలు కోట్లు.. హెడ్ వర్క్ విలువ 5,943 కోట్లు.. టీడీపీ హయాంలోనే 3,591 మాత్రమే ఖర్చు చేశారు.. కానీ, 7,422 కోట్ల అంచనాకి ప్రాజెక్టు వెళ్లిపోయిందన్నారు.. చంద్రబాబు అజ్ఞానం వల్ల ప్రాజెక్ట్ పనులు కుంటుపడ్డాయని విమర్శించారు.. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో అత్యధికంగా ఖర్చు చేసింది వైసీపీ మాత్రమే అని స్పష్టం చేశారు.. అత్యధిక ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ పోలవరం.. శరవేగంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే బాధ్యత వైసీపీ తీసుకుందన్న ఆయన.. పొరపాట్లకు తావులేకుండా పనులు పూర్తి చేయాలనే లక్ష్యంతో వైసీపీ ప్రభుత్వం ఉందని.. పోలవరం ప్రాజెక్ట్ ను ప్రారంభించబోయేది సీఎం వైఎస్ జగన్ మాత్రమేనని ప్రకటించారు.. మరోవైపు.. పోలవరంపై చంద్రబాబుతో బహిరంగ చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు మంత్రి అంబటి రాంబాబు.

# బీజేపీతో పొత్తులోనే ఉన్నామని పవన్ చెప్పాం

### రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

చీరాల, ఫిబ్రవరి 17 (మనం న్యూస్): మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ చాలా కాలం నుంచి చేస్తున్న ఆరోపణలపై గతంలో స్పందించలేదని.. ఇప్పుడు కూడా స్పందించాల్సిన అవసరం లేదని ఏపీ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు తేల్చి చెప్పారు. బీజేపీలో కార్యకర్తగా చేరి ఇవాళ ఈ స్థాయిలో ఉన్నారని.. తానేంటో పార్టీ అధిష్ఠానానికి తెలుసునని సోము అన్నారు. బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో సోము మాట్లాడారు. కొంతకాలంగా రాష్ట్ర పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న కన్నా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజుతో ఇమడలేకే భాజపాను వీడుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. సోము వీర్రాజు రాష్ట్ర బాధ్యతలు చేపట్టాక పార్టీలో వ్యక్తి పెత్తనం ఎక్కువైపోయిందని.. వర్గాలుగా చీలిపోయేలా వ్యవహరించారని తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేశారు. జనసేనతో పొత్తుపై స్పందిస్తూ.. ''విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వారాహికి పూజ సమయంలో బీజేపీ పొత్తులోనే ఉన్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. వైసీపీ ప్రభుత్వానికి 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. అయితే, అన్ని పథకాలకు తామే నిధులు ఖర్చుపెడుతున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పటం శోచనీయం'' అని సోము అన్నారు.

## ప్రధాని మోదీపై జార్జ్ సోరోస్ సంచలన వ్యాఖ్యలు

(మొదటిపేజీ తరువాయి)

నరేంద్రమోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ప్రేరేపిస్తోందని, దీనికి మోదీ జవాబు చెప్పాలని వ్యాఖ్యానించారు. అయితే సోరోస్ వ్యాఖ్యలకు కేంద్ర ప్రభుత్వం దీటుగా బదులిచ్చింది. మన ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసేందుకు విదేశీ శక్తులు కుట్రలు పన్నుతున్నాయని కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ తీవ్రంగా మండిపడ్డారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో 92 ఏళ్ల జార్జ్ సోరోస్ గురువారం ప్రసంగించారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారాన్ని ప్రస్తావించిన ఆయన.. ''మోదీ, అదానీకి దగ్గరి సంబంధాలున్నాయి. హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్ కష్టాల్లో పడింది. దీంతో మోదీ బలహీనపడే అవకాశముంది'' అని వ్యాఖ్యానించారు. అదానీ వ్యవహారం.. భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ప్రేరేపిస్తోందని, దీనిపై ప్రధాని మౌనంగా ఉంటున్నారని విమర్శించారు. ఈ ఆరోపణలపై విదేశీ మదుపర్లు అడుగుతున్న ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలన్నారు. అయితే, సోరోస్ వ్యాఖ్యలకు స్మృతి ఇరానీ ఘాటుగా బదులిచ్చారు. 'జార్జ్ సోరోస్ కేవలం ప్రధాని మోదీపైనే కాదు.. భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేస్తున్నారు. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను దోచుకున్న ఆయనను ఆ దేశం ఆర్థిక నేరగాడిగా ప్రకటించింది. అలాంటి వ్యక్తి ఇప్పుడు భారత ప్రజాస్వామ్యాన్ని విచ్ఛిన్నం చేయాలనే తన కోరికను బయటపెట్టారు. ఇలాంటి వారు ఇతర దేశాల్లో ప్రభుత్వాలను పడగొట్టి.. తమకు నచ్చిన వ్యక్తులను అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తారు. ఇందుకోసం బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడతారు. గతంలోనూ మన అంతర్గత వ్యవహారాల్లో ఇలాగే విదేశీ శక్తులు జోక్యం చేసుకోగా.. వారిని మనం ఓడించాం. ఈసారి కూడా అలాగే చేస్తాం. జార్జ్ సోరోస్‌కు వ్యతిరేకంగా దేశ ప్రజలంతా ఏకమవ్వాలి'' అని స్మృతి ఇరానీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలకు పరోక్ష హెచ్చరిక చేశారు. జార్జ్ సోరోస్ వ్యాఖ్యలకు మద్దతిచ్చే రాజకీయ సంస్థలకు ప్రజలే సరైన తీర్పునిస్తారని కేంద్రమంత్రి అన్నారు.

**కాంగ్రెస్ ఖండన..**

జార్జ్ సోరోస్ వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్ కూడా తీవ్రంగా స్పందించింది. ''అదానీ వ్యవహారం భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు దారితీస్తుందా అనేది పూర్తిగా కాంగ్రెస్, ప్రతిపక్ష పార్టీలు, మా ఎన్నికల ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. ఇందులో జార్జ్ సోరోస్‌కు ఎలాంటి సంబంధం లేదు. సోరోస్ లాంటి వ్యక్తులు మన ఎన్నికల ఫలితాలను నిర్ణయించలేరు'' అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ట్విటర్‌లో స్పష్టం చేశారు.

## ప్రతిపక్షం గొంతు వినిపిస్తే ఉలిక్కిపాటు ఎందుకు?

(మొదటిపేజీ తరువాయి)

గౌరవం లేదు. ప్రజల కోసం మాట్లాడే ప్రతిపక్షాలను నిలువరించడమే పరిపాలన అని ఈ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ భావిస్తున్నారా? అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గంలో పర్యటిస్తోన్న తెదేపా అధినేత చంద్రబాబును అడ్డుకున్న విధానం ప్రభుత్వ నియంతృత్వ పోకడలను తెలియజేస్తోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ''ప్రజా జీవితంలో ఉన్న నాయకుడిగా ఒక పార్టీ అధినేత పర్యటనకు వెళ్తే అడ్డుకోవాల్సిన అవసరం ఏముంది? అడ్డుకొనేందుకు పోలీసులు రోడ్డుకు అడ్డంగా కూర్చోవడమేంటి? ప్రజలు తమ నిరసనలు తెలిపేందుకు రోడ్డుపై బైఠాయించడం చూస్తాం.. విధి నిర్వహణలో ఉన్న పోలీసులు రోడ్డు మీద కూర్చోవడం వైకాపా పాలనలోనే చూస్తున్నాం. సభకు అనుమతి ఇచ్చిన పోలీసులే ఈ విధంగా చేయాల్సి వచ్చిందంటే వారిపై పాలకుల ఒత్తిడి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. అనపర్తిలో పోలీసుల ద్వారా చేయిస్తున్న చర్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయి. జనవాణి కార్యక్రమం కోసం నేను విశాఖపట్నం వెళ్తే వీధి దీపాలు ఆర్పి వేసి, హోటల్ గదిలో ఏ విధంగా బంధించారో ప్రజలు చూశారు. ఇప్పటంలో అక్రమ కూల్చివేతలను పరిశీలించి, బాధితులను పరామర్శించేందుకు వెళ్తుంటే అడ్డుకున్నారు. నడుస్తుంటే నడవకూడదని ఆంక్షలుపెట్టారు. రాష్ట్రంలో ప్రతిపక్షం గొంతు వినిపిస్తుంటే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతోంది? ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిని సహించలేని స్థితికి వైకాపా పాలకులు చేరారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజల కష్టాల గురించి మాట్లాడుతుంటే ఈ పాలకులకు జీర్ణం కావడం లేదు'' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

## పదవులున్నాయని అహంకారం వద్దు..

(మొదటిపేజీ తరువాయి)

ధ్వజమెత్తారు. రూ.5 లక్షల నష్టపరిహారం చెక్ ఇవ్వకుండా మంత్రి అంబటి అడ్డుకున్నారని గతంలో ఆరోపణలు వచ్చాయి.. ఇప్పటికీ నష్టపరిహారం ఇవ్వలేదంటూ విమర్శించారు. దీంతో, బాధితురాలు గంగమ్మకు జనసేన తరపున ఆర్థిక సాయం చేస్తున్నామని వెల్లడించారు.. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా దారుణాలు, దాడులు పెరిగాయని విమర్శించారు. జనసేన ఏ కార్యక్రమం చేపట్టినా ఆటంకాలు కలిగిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాల నుంచి పార్టీ సభల వరకూ ఆంక్షలే అని మండిపడ్డారు. గంగమ్మ కుమారుడు సెప్టిక్ ట్యాంకులో పడి ప్రాణాలు కోల్పోయాడు.. మంత్రి అంబటి రాంబాబు బయటకు రాకుండా పంచాయతి చేశారని.. సీఎం సహాయ నిధి నుంచి సాయం అందిస్తామని వివాదం కాకుండా జాగ్రత్త పడ్డారని విమర్శించారు నాదెండ్ల మనోహర్.. రూ.5 లక్షలు మంజూరైతే.. అందులో సగం తమకు ఇవ్వాలని అంబటి హెచ్చరించాడని ఆరోపించారు. దీంతో మమ్మల్ని కలిసి అంబటి బెదిరింపులను ధైర్యంగా చెప్పారు. ఆ సభలో మా అధినేత వైసీపీ దాష్టికాలను ప్రశ్నించారు. అంబటి రాంబాబు అవినీతిని నిలదీశారు.. నా తప్పును నిరూపించండని అంబటి రాంబాబు సవాల్‌ను జనసేన స్వీకరించిందన్నారు. బాధితురాలు గంగమ్మకు అండగా నిలబడి అంబటి అవినీతిని బయట పెట్టామని ప్రకటించారు. ఎన్ని బెదిరింపులు వచ్చినా గంగమ్మ ధైర్యంగా నిలబడ్డారు. ఒక ఎమ్మెల్యే అయి ఉండి ఒక పేద మహిళను ఇబ్బందులు పెట్టారని ఫైర్ అయ్యారు. చివరికి రూ.5 లక్షల చెక్ ఆమెకు ఇవ్వకుండా వెనక్కి పంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సత్తెనపల్లి ప్రజల ఓట్లతో గెలిచి ఆ ప్రజలపైనే ప్రతీకారమా..? మీ కక్షలతో పేదల జీవితాలతో ఆడుకుంటారా..? చెక్ కనిపించడం లేదని అధికారులు కూడా డ్రామాలు ఆడతారా? చేతికి వచ్చిన కొడుకు చనిపోతే ఆ తల్లి మీద కనీస జాలి లేదా..? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. పదవుల్లో ఉన్నామని అహంకారంతో ఉంటే.. సాగనంపడం ఖాయమని హెచ్చరించిన ఆయన.. ఎన్ని ప్రయత్నాలు చేసినా అంబటి రాంబాబు అధికారం అండతో డబ్బులు రాకుండా చేశారని.. అక్క, చెల్లెళ్లు అని చెప్పే సీఎం జగన్‌కి చిత్తశుద్ధి ఉంటే అంబటి రాంబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ తల్లికి జరిగిన అన్యాయంపై జనసేన మానవత్వంతో స్పందించింది. మా వంతుగా నాలుగు లక్షల రూపాయలు గంగమ్మకు అంద చేశాం. సవాల్ చేసిన అంబటి రాంబాబు రాజీనామా చేసి మాట మీద నిలబడాలంటూ సవాల్ విసిరారు నాదెండ్ల మనోహర్.

## టీడీపీలో చేరిన మహాసేన రాజేశ్

సామర్లకోట: వైసీపీ ప్రభుత్వ విధానాలపై సోషల్ మీడియా వేదికగా సునిశిత విమర్శలు చేసే మహాసేన రాజేశ్ టీడీపీలో చేరారు. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోటలో దళిత సామాజికవర్గంతో నిర్వహించిన సమావేశంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ ''2019 ఎన్నికలకు ముందు చంద్రబాబును దళిత ద్రోహిగా సీఎం జగన్ చిత్రీకరించారు. జగన్ మాటలు విని చంద్రబాబును అపార్థం చేసుకున్నాం. అయితే నిజమైన దళిత ద్రోహి ఎవరో త్వరగానే గ్రహించాం. ఎస్సీలకు చంద్రబాబు 27 సంక్షేమ పథకాలను అమలు చేస్తే.. వైసీపీ ప్రభుత్వం రాగానే జగన్ వాటిని రద్దు చేశారు. 2019లో తప్పు చేయకుండా ఉండుంటే అమరావతి నిర్మాణం పూర్తయ్యేది. దళితులు ఎవరి కాళ్లమీద వారు నిలబడేలా చంద్రబాబు చేశారు. చీకటి వచ్చాకే వెలుగు విలువ తెలుస్తుంది. జగన్ తుగ్లక్ పాలన చూశాక చంద్రబాబు పాలన రామరాజ్యం అని అర్థమవుతోంది'' అని ఆయన వ్యాఖ్యానించారు.

## రీసర్వే పూర్తి అయిన భూముల్లో హద్దురాళ్ళు నాటడం పూర్తి కావాలి: జేసీ




తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 17, మనం న్యూస్: జిల్లాలో రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో హద్దు రాళ్ళ ను నాటడం పూర్తికావాలని, ఇప్పటికే ఇంటి పట్టాలు అందించిన వారి వివరాలు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని జెసి డి.కె.బాలాజీ సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో జిల్లాలోని ఆర్డిఒ లతో , తహసిల్దార్లతో , సర్వేయర్లతో జెసి, డి ఆర్ ఓ సమావేశమై పలు అంశాలపై చర్చించారు. జెసి మాట్లాడుతూ ఎన్నికల విధులు కేటాయించిన సర్వేయర్లు సూచించిన మేరకు హాజరు కావలసి



ఉంటుందని, రీ సర్వే పనులను కూడా అనుకున్నసమయం మేరకు పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. అసైన్డ్ భూముల జాబితా సిద్ధంచేయాలని, మ్యుటేషన్లకు సంబందించి వారసులు ఒకరు వున్నచోట తక్షణమే పూర్తిచేయాలని అన్నారు. రీసర్వే సమయంలో ఖాతాలో చిన్న తప్పులు కూడా లేకుండా చూడాలని అన్నారు. నాయుడుపేట జాతీయ రహదారి సంబంధించి భూసేకరణ త్రి-డి పూర్తి కావాలని సూచించారు. డిఆర్ ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎం.ఎల్.సి.ఎన్నికలకు సంబంధించి కోర్టు ఉత్తర్వులు మేరకు ప్రవేటు పాటశాల ఉపాద్యాయులు డి ఇ ఓ కౌంటర్ సంతకం లేనివి ఓటరుగా ఆమోదించ రాదని అన్నారు. చిన్న పొరపాటుకు తావులేకుండా క్లైముల పరిశీలన వుండాలని అన్నారు. ఎన్నికల విధులు కేటాయించిన అధికారులు సిబ్బంది సూచించిన తేదీలల్లో శిక్షణకు, విధులకు హాజరు కావాలని అన్నారు. ఈ సమీక్షలో ఆర్డిఓ లు కనకనరసా రెడ్డి, కిరణ్ కుమార్ , చంద్ర ముని, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కోదండరామి రెడ్డి, ఎ డి సర్వే అండ్ లాండ్ రికారడ్స్ జయరాజ్ , తహసిల్దార్లు, సర్వేయర్లు పాల్గొన్నారు....

## రండి పోదాం కాశి గుట్టకు..!!

### -ఘనంగా శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు




కురబలకోట, ఫిబ్రవరి 17, మనం న్యూస్: కురబలకోట మండలంకంటే వారిపల్లె దగ్గరున్న కాశీ గుట్టపై ఈసారి కూడా శివరాత్రి వేడుకలనుఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మారప్పస్వామి,కార్యనిర్వాహకురాలు వెలుగు సంఘమిత్ర వసంత ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు గావించారు. పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారు. జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, కృష్ణారెడ్డి సిద్దార్థ కళాశాలనిర్వాహకులు కృష్ణారెడ్డి, సర్పంచ్ నాగరత్న, ఈశ్వర్, రవీంద్రరెడ్డి.బయ్యారెడ్డి, రమణారెడ్డి, రఘునాథరెడ్డి తది సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇప్పటికే గుట్టపై తాగు నీటి సౌకర్యం కల్పించారు. దారి సౌకర్యం ఉంది. నిరుటి కన్నా ఈ సారి వైభవంగా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు గావించారు.

## విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు

### - లైసెన్స్ లేని మూడు వాటర్ ప్లాంట్లు మూసివేత



చిత్తూరు, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంఖ బ్రత భాగ్చి ఐపిఎస్ ఆదేశముల మేరకు జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె ఈశ్వర రెడ్డి ఆధ్వర్యం లొ విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ మరియు లీగల్ మెట్రోలజి అధికారులతో కూడి రెండు బృందాలుగా ఏర్పడి శుక్రవారం నాడు తేది శ్రీకాళహస్తి మండలం తొండవాన్ పురం లోని ఎ ఆక్వా ఫ్రెష్, కే.వి.బి.పురం లోని ఆక్వా లైట్ మరియు పానటురు గ్రామం, గుడిపాల మండలం లోని ఆరో ఆక్వా మినరల్ వాటర్ ప్లాంట్స్ ఆర్.వో ప్లాంట్స్ లను ఆకస్మిక తనిఖీలు చేయటమైనది. ఈ తనికీలలో వాటర్ ప్లాంట్స్ యజమానులు తగిన లైసెన్సులు కలిగిలేనందున , నీటి నాణ్యత మరియు శుబ్రత మొదలగు అశ్రద్ధ వహించినందున, ప్రజల ఆరోగ్యం కు హాని కలిగించే రీతిగా ఉండడం వలన వాటినీ సీజ్ చేయడం జరిగింది. . ఈ సందర్భంగా కె ఈశ్వర రెడ్డి, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిమాట్లాడుతూ తనికీలు నిరంతరంగా కొనసాగుతాయని, వాటర్ ప్లాంట్స్ లలో నియమ నీబంధనలను అతిక్రమించి ప్రజల ఆరోగ్యం కు హాని కలిగించే వారిపై కటిన చర్యలు తీసుకోనబడునని తెలిపారు.



# ఏపీ ఎస్ఆర్ఎంలో 'పారి బిజినెస్ స్కూల్'

### - శుక్రవారం లాంఛనంగా ప్రారంభం




అమరావతి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో శుక్రవారం సాయంత్రం వర్సిటీ యాజమాన్యం 'పారి బిజినెస్ స్కూల్ ను ఘనంగా ప్రారంభించింది. ఉత్తరాది రాష్ట్రాల్లో పేరున్న కెరీర్ 360 ఎడ్యుకేషన్ పోర్టల్ వ్యవస్థాపక ఛైర్మన్ మహేశ్ పేరి, బార్ క్లేస్ ఇండియా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బాల అయ్యర్లు ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించి పారి బిజినెస్ స్కూలు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఆడిటోరియంలో జరిగిన స్కూల్ ప్రారంభ సదస్సులో మహేశ్ పేరి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయనీ, విద్యార్థులు టెక్నాలజీ ప్రయోజనాలను అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. వినమ్రత. పెద్దల పట్ల గౌరవం విద్యార్థుల ఉన్నతికి దోహదపడతాయన్నారు. బార్ క్లేస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ బాల అయ్యర్ మాట్లాడుతూ, ఇంజినీరింగ్ చదువులు పూర్తయ్యాక, హయ్యర్ ఎడ్యుకేషన్ కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులు అన్నింటా అవగాహన కలిగి సరైన యూనివర్సిటీలను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకుని నిజాయితీగా మెలగాలని సూచించారు. ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ, ప్రొఫెసర్ నికోలస్, ప్రశాంత్ మహాపాత్ర వంటి ప్రముఖుల సూచనలతో ఏపీ ఎస్ఆర్ఎం ఏర్పాటు జరిగిందనీ, యూనివర్సిటీ అభివృద్ధికి వారందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. రీసెర్చ్ ఇంటెన్సివ్ యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎంను అభివృద్ధి చేశామనీ, త్వరలో ఇక్కడ లా కళాశాలను కూడా ఏర్పాటు చేయనున్నామన్నారు. న్యూయార్క్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రెసిడెంట్ అండ్ సీఈవో డాక్టర్ నికోలస్, కాలిఫోర్నియా యూనివర్సిటీ (యూఎస్ఏ)వైస్ ఛాన్సలర్ డాక్టర్ ప్రశాంత్ మహాపాత్రలు హాజరై క్యూటివ్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్, కంస్యూమర్ రీసెర్చ్ సెంటర్లను ప్రారంభించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కే ఆరోరా, పారి స్కూల్ డీన్ డాక్టర్ భరద్వాజ్ నూతన కోర్సుల వివరాలను వెల్లడించారు. ఎంబీఏ, బీబీఏ, పీహెచ్ ప్రోగ్రాములను నిర్వహిస్తున్నామని వివరించారు.అనంతరంవిద్యార్థులతో చర్చా గోష్ఠిలో పాల్గొని పలుసందేహాలను నివృత్తి చేశారు.

**టీటీడీ ఆలయానికి బస్సుల వితరణ**

అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, కృష్ణానది ఒడ్డున గల వెంకటపాలెంలో టీటీడీ నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తరపున రెండు బస్సులు అందజేస్తున్నామన్నారు. విజయవాడ, గుంటూరు పట్టణాల నుంచి స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల ప్రయోజనార్థం బస్సులను అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అతుల్ త్రిపాఠి, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొగిలేశ్వర స్వామి ఆలయంలో హర హర మహాదేవ శంభో శివ నామంతో మారుమోగుతున్న మొగుడేశ్వరుడు



బంగారుపాలెం, ఫిబ్రవరి 17, మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలంలోని మొగిలి గ్రామంలో స్వయముగా వెలసియున్న శ్రీ మొగలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఈనెల 15 తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతున్న ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు కర్ణాటకకు తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తుల స్వామి వారి నిదర్శనం చుకుంటారు. తమ కోరికలు తీర్చే భగవంతుడు శ్రీ ముగిలేశ్వర స్వామి అని భక్తులు నమ్మకము. అందుకే ఇది దినం శివరాత్రి పర్వదినముగా శివపార్వతుల భక్తులకు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ తమ మొక్కులను తీసుకుంటారు. బిందెల్లేని బిడ్డలు లేని మహిళలు 12 గంటల పాటు సాష్టాంగం నమస్కారం చేసి బిడ్డలు కలుగు తరలి వారి నమ్మకం. అలా బిడ్డలు కలిగిన వారి పిల్లలకు మొగిలిప్ప. కామాక్షమ్మ అని పేర్లు పెట్టుకుంటారు. కోనేటిలో స్నానం ఆశ్రమించి భక్తులు ముందుగా ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం మూల విరాట స్వామి అమ్మవార్లకు దర్శించుకుంటారు.ప్రతి ఏడాది శ్రీ మొగిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఇక్కడ జరుగుతాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తారు. ఆలయ ఈవో మునిరాజు వంశపార ధర్మకర్త ఎంబి విజయ్ కుమారు చేపట్టారు. ఆలయ పరాగణములో ఎలాంటి ఇబ్బందులు భక్తులు గురి కాకుండా సర్వ పందిళ్లు భారీ గేట్లు టు లైన్లో ఏర్పాటు చేశారు. తమిళనాడు కర్ణాటక నుండి బస్సు సవికరం ఎలాంటి ఆహ్వానించయ్య సంఘటన లు జరగకుండా పలమనేరు గంగవరం బంగారుపాళ్యం. చిత్తూరు మొగిలి ఏర్పాటు చేసినట్టు భక్తులకు నీరు వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులను ఆకట్టుకునే విధంగా ఆలయ చుట్టుపక్కల విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశామని అన్నారు.భక్తులు ఈ దైవకార్యాన్ని విజయవ ంతం చేయాలని ఈవో మునిరాజు తెలియజే శారు.. సల పురాణం. బంగారుపాలి మండలం మొగిలి గ్రామంలో వెలిసియున్న శ్రీ మొగలిరేకులు స్వామి ఆలయానికి లెక్కకు మించిన రోహిత్యాలు ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయి. మొగలేశ్వర స్వామి ఆలయానికి హరిహరి క్షేత్రమని శిష్యుల క్షేత్రమని మొగలియేస క్షేత్రమని పేర్లు ఉన్నాయి. శ్రీ మొగలేశ్వర స్వామి గర్భగుడికి దక్షిణమున కోనేరును శివుల తీర్చమని పేరు. అప్పుడు పరిస్థితి చూసిన మొగలి వారి పల్లికి చెందిన భక్తుడు గోపాలుడు శ్రీకృష్ణుని ప్రార్థించారు. శ్రీకృష్ణుడు శ్రీ మహా శివుని ప్రార్థించాడు శ్రీకృష్ణ ప్రార్థన విని శివుడు ప్రత్యక్షమై తన త్రిశూలంతో పొడిచాడని అప్పటి నుంచి అంతర్భాగంలో ఉన్న సరస్వతి నది పాగ పైకి పొంగి నీరు పురుషముగా ఏర్పడిందని విధి ఇది ఆతాలు చెబుతున్నాయి. ఈ పుష్పంగిలో సానవాసించిన సర్వరోగాలు మాయమవు తుందని భక్తులు నమ్మకం.మొగలి వారి పల్లి లో ఒక రైతు పశువుల వేపుతుండగా జీవనం సాగించేవాడు అతని మందలో నుండి ఒక ఆవు దేవరకొండకు వెళ్లి శివపార్వతుల ఉన్న గృహలోకి వెళ్లి పాలు ఇచ్చి వచ్చేవని తెలిసింది. ఇంటి వద్ద పాలు ఇవ్వక పోవడానికి కారణం ఏమని తెలియక ఒకరోజు ఆవులు వెంబడి ంచారు. శివపార్వతుల నుండి చూసి మొగిలిప్ప ధనుడ య్యాడు అయితే తాము నివసించు సంగతి ఇతరులకు చెప్పిన నేతల మూడు ఒప్పులుగా పగులుతుందని మరణిస్తావని పార్వతీ పరవశులు చెప్పించిందని వేసనాలు చెబుతు న్నాయి. అప్పుడు మొగులప్ప జరిగిన సంఘటన చెపుతానని ఊరి పెద్దలు పిలిపించి చి చి చేర్చమని దానిపై కూర్చొని జరిగిన ఉత్తమంతా అని చెప్పాడు. వెంటనే తల పగిలి మృతి చెందాడని అందువల్లనే ఈ గ్రామానికి మొగిలి అని మొగిలేశ్వర స్వామి అని పేరు కలిగిందని చెప్పుకుంటారు. అప్పటి నుండి శ్రీ ముగిలేశ్వరం స్వామి ఆలయం ప్రసి ద్ధిగాంచి దక్షిణ కాశీగా పేరు చెందింది జిల్లాలో అతి పెద్ద పురాతన ఆలయాల ముఖ్యమైన క్షేత్రముగా వెలుగు చెందింది. ఇక్కడ ప్రతి ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతాయి. ఈ మహాశివ రాత్రి సందర్భంగా మొగలి ఆలయములో ఆలయ వంశపధర్మకర్త ఎంబి విజయ్ కుమారు. కార్యనిర్వహణ అధికారి మునిరాజు. పలమనేరు బంగారు పాలెం సీఐ నరసింహారెడ్డి. బంగారుపాలు ఎస్సై మల్లికార్జునెడ్డి. ఏఎస్ఐ మల్లప్ప. పలమనేరు పోలీస్ సిబ్బంది చిత్తూరు ఆర్డీవో రేణుక. బంగారుపాలెం తాసిల్దార్ బిల్ రాజ్. వీఆర్వోలు ఆలయ సిబ్బంది కుమార్ మధు బాలాజీ మాజీ జమిందార్లు మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. పలువురు అధికారులు ఆలయ చుట్టుపక్కల భక్తులకు ఏ అటెంకులో జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికల సాధనపై అధికారులు దృష్టి పెట్టాలి

### - ఎస్ డి జి లక్ష్యాల పురోగతిపైనే ప్రపంచ దేశాలలో దేశ, రాష్ట్ర ర్యాంకింగ్

### - కార్యదర్శి విజయ్ కుమార్ప్రతి అధికారి ఎస్. డి. జి. లక్ష్యాల సూచికలు అమలు భాద్యత తప్పనిసరి - జిల్లా కలెక్టర్



తిరుపతిటౌన్,ఫిబ్రవరి 17, మనం న్యూస్: సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికల (ఎస్డిజి)పై అధికారులు అవగాహన పెంపొందించుకుని, వాటిపై దృష్టి పెట్టి సకాలంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని, వాటి ఆధారంగానే ప్రపంచ దేశాల అభివృద్ధి, నాణ్యమైన జీవన విధానం, మానవజాతి అభివృద్ధి, జంతుజాల సంరక్షణకు దోహదం చేస్తుందని, అందులో మన దేశ, రాష్ట్ర ర్యాంకింగ్ ఆధారపడి ఉంటుందని ప్లానింగ్ విభాగ కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో రాష్ట్ర ప్రణాళిక శాఖ ఏర్పాటు చేసిన ఎస్. డి. జి., స్పందన ఓరియంటేషన్ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ కార్యదర్శి తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, జె సి డి కే బాలాజీ, మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలి , చిత్తూరు , తిరుపతి జిల్లాల జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి, మండల స్థాయి, పోలిస్ అధికారులు పాల్గొన్న కార్యక్రమాన్ని అన్ని సచివాలయాల సిబ్బంది వీక్షించే విధంగా యుట్యూబ్ లింక్ ఏర్పాటు చేసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. . ఈ సందర్భంగా ప్లానింగ్ కార్యదర్శి మాట్లాడుతూ మానవ జాతి అభివృద్ధి కోసమే ప్రపంచ దేశాలు సమావేశమై ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రప్రంచ దేశాలు ఒకతాటిపై యునైటెడ్ నేషన్స్ లో 2000 సంవత్సరంలో ఎనిమిది అంశాలు 15 సంవత్సరాల కాలపరిమితితో సుస్థిరమైన అభివృద్ధి సాధన ఉండాలని నిర్దేశించారని అందులో ప్రధాన అంశాలు పేదరిక నిర్మూలన, ప్రాథమిక విద్యను ప్రోత్సహించడం ,అటవీసంపద కాపాడటం నిర్దేశిచుకున్నారని అన్నారు. 2015 మరో 30 సంవత్సరాల్లో మెరుగైన ఎస్.డి.జి. అంశాలు పేదరిక నిర్మూల న, పేదల ఆకలి తీర్చడం, ఆరోగ్యజీవనం, విద్య తప్పనిసరి చేయడం, పరిసరాల పరిశుభ్రత, విద్యత్, ఆర్థక ఎదుగదల, పరిశ్రమలు స్థాపన, సమాజ సమానత్వం, నీరు, వాతావరణం, భూమిని , సముద్ర జల జీవుల రక్షణ, శాంతి, చట్టాలు అమలు, సంతోష ఆర్థిక జీవనం వంటి అంశాలతో అభివృద్ధి నుండి ఏఒక్కరిని మినహాయించ రాదని అందరి జీవితాలలో సమగ్ర అభివృద్ధి సాధించాలి మేధావులు నిర్దేశించారని, మనం భాద్యతతో అమలు చేసి మానవజాతి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. భారత దేశం మిగిలిన ప్రపంచ దేశాలతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సూచికలను అమలు చేసి 2030 నాటికి లక్ష్యాలను సాదించే దిశగా దేశంలోని అన్ని రాష్ట్రాలు వీటిపై దృష్టి సారించి లక్ష్యాలను సాదించటమే ఈ సూచీల ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఎస్. డి. జి. లో సామాజిక, ఆర్థిక, పర్యావరణ మరియు సుపరిపాలన కేటగిరీలలో అత్యంత ముఖ్యమైన 17 ప్రాధాన్యత అంశాల సూచికలైన పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, ఆరోగ్య సంరక్షణ, నాణ్యమైన విద్య, లింగ సమానత్వం, సురక్షితమైన నీరు, పరిశుభ్రత, అసమానతల తొలగింపు, ఉపాధి , ఆర్థిక అభివృద్ధి, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, శాంతి, న్యాయ వ్యవస్థలు వాతావరణ పరిరక్షణ తదితర అంశాలపై దృష్టి సారించి వాటిని అమలు పరచే దిశ లో అందరు అధికారులు బాధ్యతా యుతంగా, ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని సూచించారు. మనసుతో పని చేస్తే చేసే పనిలో కష్టం అనిపించదు అని ఇష్టంతో చేసే పని ఎప్పటికీ కష్టం కాదని అన్నారు. తిరుపతి, చిత్తూరు జిల్లాలలోని జిల్లా స్థాయి, మండల స్థాయి, మున్సిపల్ స్థాయి, గ్రామ, వార్డు స్థాయి అధికారులు ఈ ఈ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకుని లక్ష్యాల పురోగతిపై ఎప్పటికప్పుడు వారు మండల స్థాయి/ మున్సిపల్ స్థాయి గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో వారి సిబ్బందిని సమీక్ష చేయాలని తదనుగుణంగా లక్ష్యాల సాధన దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు.తిరుపతి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై పూర్తి అవగాహనతో వాటి ప్రాముఖ్యత తెలుసుకుని వాటిని అందిపుచ్చుకుని జిల్లా స్థాయి నుండి గ్రామ వార్డు స్థాయి వరకు క్షేత్ర స్థాయిలో ఎలాంటి లోపాలు లేకుండా అమలు చేసేలా ఉండాలని అన్నారు. జిల్లా స్థాయిలో వివిధ శాఖలు వారు అమలు చేస్తున్న పథకాలలో గల మొత్తం 61 సూచికలను బాధ్యతగా పర్యవేక్షించాల్సి ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రణాళిక శాఖ కార్యదర్శి వారు ఏర్పాటు చేసిన ఎస్ డి జి లక్ష్యాల సాధన వర్క్ షాప్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వారి రోజువారి విధులలో భాగంగా ఎస్. డి. జి. లక్ష్యాల సూచికల అమలు, పర్యవేక్షణ అలవరుచుకోవాలని సూచీలకు సంబంధించిన పురోగతి సమాచారాన్ని తప్పకుండా ఆన్ లైన్లో నమోదు చేసి ఖచ్చితత్వాన్ని సరిచూసుకోవాలని తెలిపారు. అనీమియా, హెచ్. బీ .శాతం తక్కువ గల గర్భిణీ, బాల బాలికలకు, ఎత్తు బరువు ఎదుగుదల లోపం వంటి లోపాలతో బాధ పడుతున్న పిల్లలకు వైద్య శాఖ, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న పౌష్టికాహారం, మందులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని అన్నారు. నాయుడుపేట రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను సందర్శించిన సందర్భంగా 630 మంది విద్యార్థులు అనీమియాతో బాధ పడుతున్నట్లు గుర్తించామని వారికి రెగ్యులర్ గా అందచేస్తున్న పాలు, గుడ్డు, చిక్కీలతో పాటు స్థానిక దాతల సహకారంతో వారికి అదనపు ఆహారంగా పాలు, గుడ్లు తదితర పౌష్టిక ఆహారం అందించడం ద్వారా వారిలో నలుగురు మినహా అందరూ రెండు నెలల్లో అనీమియా బారి నుండి బయట పడ్డారని గుర్తు చేశారు. సి.ఎస్.ఆర్. నిధులతో అవసరం వున్నచోట అదనపు పౌష్టికాహారం అందిచడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు. వైద్య, మహిళల శిశు సంక్షేమం, పోలిస్ , స్పందన, పంచాయితీ రాజ్ శాఖలు సీనియర్ కన్సెల్ టెంట్లు ఎస్.డి.జి. లక్ష్యాల సాధనకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ల ద్వార అవగాహన కల్పించారు. జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారులు అశోక్ కుమార్ రెడ్డి, లక్ష్మీదేవి, చిత్తూరు, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారులు రాజశేఖర్, శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ జగదీష్, ఆర్డీఓలు, పోలీస్ అధికారులు, ముని సిపల్,మండలఅధికారులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా మొగలి ఆలయంలో భారీ బందోబస్తు: సీఐ



బంగారుపాలెం, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : నేడు మొగిలి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బంగారుపాళ్యం సిఐ నరసింహారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ నేడు హరహర మహాదేవ శంభో శంకర అని నామముతో మారుమోగుతున్న ఆ పరమశివుడు మొగిలి స్వామి జిల్లా గాని జిల్లా నుండి భక్తులుఅధిక సంఖ్యలో ప్రజలు వస్తున్న సందర్భంగా భక్తులకు ఏ ఆటాకులు జరగకుండా ఆలయము చుట్టుపక్కల భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ నరసింహారెడ్డి తెలిపారు. అక్కడక్కడ వాహనాలు నిలపరాదని అన్నారు. వాహనాల్లో వచ్చేవారు నెమ్మదిగా వచ్చి దర్శనం చేసుకుని వెళ్లాలని అన్నారు. భక్తులు ప్రతి ఒకరు నిబంధనలు పాడించి దర్శనానికి వెళ్లాలని సూచన సలహాలు చేశారు. అలాగే బంగారు పాలెం. మొగిలి. పలమనేరు. మొగిలి. ఆర్టీసీ బస్సులు ప్రయాణించేవారు నెమ్మదిగా వెళ్లే విధముగా చూడాలని భక్తులకు తెలియజేశారు. వాహనాల వచ్చేవారు ప్రతి ఒక్కరూ నెమ్మదిగా వచ్చి దర్శనం చేసుకుని వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై టీటీడీ ఈవో సమీక్ష



తిరుపతి (టీటీడీ),ఫిబ్రవరి 17, మనం న్యూస్: ధార్మిక ప్రాజెక్టుల కార్యకలాపాలపై టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి శుక్రవారం జెఈవో సదా భార్గవితో కలిసి సమీక్ష నిర్వహించారు. తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలో గల కార్యాలయంలో ఈ సమీక్ష జరిగింది.ఈ సందర్భంగా ఆయా ప్రాజెక్టుల అధికారులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కార్యకలాపాలను తెలియజేశారు. ధార్మిక కార్యక్రమాలతో వార్షిక క్యాలెండర్ను రూపొందించాలని ఈవో సూచించారు. అనంతరం మనగుడి, కల్యాణమస్తు, గుడికో గోమాత, అష్టాదశపురాణాలు, అన్నమాచార్య సంకీర్తనలు, దాసపదాలు, ఆళ్వార్ల సాహిత్యం, చతుర్వేద హవనాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.



అయా ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ అంశాలు, నియామకాలు, చెల్లింపులు, కళాకారుల సమస్యలపై వేరువేరుగా సమీక్షలు నిర్వహించి త్వరితగతిన పరిష్కరించాలని జెఈవోకు ఈవో సూచించారు.ఈ సమీక్షలో ధార్మిక ప్రాజెక్టుల అధికారి విజయలక్ష్మి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు డా. విభీషణశర్మ, హెచ్డిపిపి ఏఈవో శ్రీరాములు, ప్రోగ్రాం అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పాదయాత్రను నిలుపుదల చేయండి


### -వైయస్ఆర్ టియుసి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కు నివేదన



తిరుపతి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: మార్చి నెలలో జరగబోవు ఉపాధ్యాయుల మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల కోడ్ ఈ నెల 9వ తేది నుండి అమలవుతున్న వేల యువగళం పేరిట తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రను నిలుపుదల చేయాలని కోరుతూ శుక్ర వారం ఉదయం తిరుపతి కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ వెంకటరమణ రెడ్డి కి వై ఎస్ ఆర్ టి యు సీ అధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వై ఎస్ ఆర్ టి యు సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రాజా రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన తిరుపతి జిల్లాలోకి రానున్నారని, పాదయాత్రలో భాగంగా ఆ పార్టీకి సంబంధించిన పథకాలు, ప్రచారం, కరపత్రాలు పంచడం జరుగుతుంది, రాజకీయ ఉపన్యాసం చేయడం వల్ల ఎన్నికల కోడ్ నీ ఉల్లంఘించే అవకాశం ఉందని తెలిపారు, ఈ మధ్య నే నగరిలో మంత్రి అర్ కే రోజా గారి ఇంటి వద్ద టీ డీ పీ మహిళా విభాగం పేరుతో రాజకీయం చేశారని అన్నారు. అం దుకని ఆ పాదయాత్ర ను నిలుపుదల చేయవలసిందిగా తిరుపతి జిల్లా కలెక్టర్ కు వై యస్ ఆర్ టి యు సి నాయకులు నివేదన చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ముహమ్మద్ రఫీ, నగర కార్యదర్శి శ్రీమంతుల రామయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, పెదరాయుడు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీకపిలేశ్వరాలయంలో మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

### - అర్ధరాత్రి వరకు సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు



తిరుపతి (టీటీడీ), ఫిబ్రవరి 17, మనం న్యూస్: తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 18వ తేదీ శనివారంమహాశివరాత్రిపర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉండడంతో ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రిసందర్భంగా శనివారం తెల్లవారుజామున 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు రథోత్సవం(భోగితేరు), ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపనతిరుమంజనం, సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన నంది వాహనసేవ జరుగనున్నాయి. ఉదయం 5.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఫిబ్రవరి 19వ తేదీ ఆదివారం తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు. ఆధ్యాత్మికసాంస్కృతికకార్యక్రమాలుతిరుపతిలోని శ్రీకపిలేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు హరికథ, ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తిసంగీతం, హరికథ కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శివపురాణం ప్రవచనం, సాయంత్రం 5 నుంచి రాత్రి 9 గంటల వరకు ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో సంగీత, నృత్య కార్యక్రమాలు జరుగనున్నాయి. అదేవిధంగా, రాత్రి 9.30 నుంచి 11 గంటల వరకు నృత్య ప్రదర్శన, రాత్రి 11 నుంచి 12.30 గంటల వరకు శివోహం భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## మదనపల్లెలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యేలు



మదనపల్లె, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : ఈ నెల 18,19 తేదీలలో అన్నమయ్య జిల్లా,మదనపల్లెలో జరిగే ఇజ్తీమా ఏర్పాట్లను శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,రాయచోటి, మదనపల్లె శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి,నవాజ్ బాషాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి,నవాజ్ బాషాలు మాట్లాడుతూ రెండురోజులపాటు మదనపల్లెలో అత్యంత పవిత్రంగా,భక్తిశ్రద్ధలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు రెండు లక్షల మంది రానున్నారన్నారు. దెవభక్తి,క్రమశిక్షణ,శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు,ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు,కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం హర్షదాయకమన్నారు.ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్,బేపారి మహమ్మద్ ఖాన్,జాకీర్,గౌస్ ఖాన్,రియాజుర్ రెహమాన్,ఇర్షాద్,సున్నా పాల్గొన్నారు.

# దేశం గర్వపడేలా జగనన్న పాలన

### గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు వారధిలా.. సైనికుల్లా పనిచేయాలి
### రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలి
### గాలివీడు మండల గృహ సారథులు,సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 17, మనం న్యూస్: ప్రజా సంక్షేమ పాలనను క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడంలో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, వారధిలా, సైనికుల్లా పనిచేయాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం గాలివీడు లోని ఎస్ కె ఫంక్షన్ హాల్ లో గాలివీడు మండల గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్ల సమావేశంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశం గర్వపడేవిధంగా ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆశయాలను ప్రజల చెంతకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులుపై ఉందన్నారు. దేశ రాజకీయ చరిత్రలో తాను చేసిన పనులను చూడండి..ప్రజలకు మంచి జరిగి ఉంటేనే ఓటెయ్యండి అని ధైర్యంగా చెప్పిన ఏకైక వ్యక్తి సీఎం జగన్ అని తెలిపారు.

**చంద్రబాబు పదిహేనేళ్ల పాలనలో**
**శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా....**

చంద్రబాబు పదిహేనేళ్ల పాలనలో చెప్పుకునేందుకు శాశ్విత అభివృద్ధి పథకం ఒక్కటైనా ఉందా అని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ హయాంలో గాలివీడు మండలానికి సంబంధించి వెలిగల్లు ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ పథకం,నాడు నేడు ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, జగనన్న కాలనీలు, గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణాతో గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు.గాలివీడులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు.కృష్ణ జలాలను వైఎస్ఆర్ వెలిగల్లు ప్రాజెక్ట్ కు అందించి తద్వారా మండలంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు.

**ఎన్నికల మ్యానిఫెస్టో ను ఆన్ లైన్ లో**
**లేకుండా చేసిన ఘనత టి డి పి ది.....**

గత టి డి పి ప్రభుత్వ హయాంలో ఎన్నికల మ్యానిఫెస్టోను ఆన్ లైన్ లో లేకుండా చేసిన చరిత్ర వారిదని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.అదే సీఎం జగన్ మూడన్నరేళ్ల పాలనా కాలంలో 98 శాతానికి పైగా హామీలను అమలు చేసిన ఘనత దక్కుతుందన్నారు.రూ 1.98 లక్షల కోట్లను నేరుగా వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు సీఎం జగన్ అందించారన్నారు.
రాయచోటిని జిల్లా కేంద్రం చేసి సీఎం చరిత్రలో నిలిచిపోతారు...
ఎంతో వెనుకబడిన రాయచోటిని జిల్లా కేంద్రం చేసిన సీఎం జగన్ చరిత్రలో నిలిచిపోతారని శ్రీకాంత్ రెడ్డి అన్నారు.కలెక్టర్,ఎస్ పి తదితర 98 శాఖల జిల్లా అధికారులు అందుబాటులో ఉన్నారన్నారు.జగన్ ను విమర్శించే అర్హత లోకేష్ కి లేదన్నారు.



రాజు మంచివారైతే ప్రకృతి సహకరిస్తుంది..
పాలనలో రాజు మంచి వారైతే ప్రకృతి కూడా కరుణిస్తుందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఇది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్, సీఎం జగన్ లకు వర్తిస్తుందన్నారు.అప్పటి వైఎస్ఆర్ పాలనలో వర్షాలు సంవృద్ధిగా కురిసాయని, ఇప్పుడు సీఎం జగన్ పాలనలో వర్షాలు సంవృద్ధిగా కురుస్తున్నాయన్నారు. ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,వైస్ ఎంపీపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, నాయకులు ఎస్ కె ఖాదర్ మోహిద్దీన్, సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ ఆవుల నాగ భూషణ్ రెడ్డి, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,సచివాలయ కన్వీనర్ లు పాల్గొన్నారు .

## చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దారుణం



రామకుప్పం, పిబ్రవరి 17, మనం న్యూస్ :తూర్పుగోదావరి జిల్లాలో టిడిపి అధినేత చంద్రబాబు పర్యటన ను పోలీసులు అడ్డుకోవడం దారుణమని శుక్రవారం రామకుప్పం మండల టి. డి. పి నేతలు నిరసనవ్యక్తం చేశారు ప్రజాస్వామ్యబద్ధంగా పాలకుల ప్రజావేతరక విధానా లను ప్రజలకు తెలియజెసి చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబూనాయుడుని పోలీసులు అడ్డుకోవడం దారుణమ న్నారు అధికారపార్టీ నాయకులకు పోలీసులు కొమ్ముకాస్తూన్నారన్నారు రాష్ట్రంలో రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం వైసిపి ప్రభుత్వానికి అలవాటుగా మారింది గతంలో టిడిపి ప్రభుత్వం జగన్ షర్మిల పాదయాత్రలకు ఎటువంటి అడ్డంకులు కలగకుండా తగు భద్రతకల్పించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం నిరంకుశ ధోరణి పక్కన పెట్టి ప్రతిపక్ష నేతల పర్యటనలను అడ్డుకోవడం మానుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షడు ఏ ఆనందరెడ్డి మాజీ అధ్యక్షడు సి. ఆంజనేయరెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షడు మునస్వామి నరసింహులు జయశంకర్ రామకృష్ణప్ప సత్య జయశంకర్ మహ్మద్ రఫి మనోహర్ వెంకటరమణ నాయక్ పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీకాళహస్తిని ఆదర్శ నియోజకవర్గంగా చేస్తాం

### - వగళం సభలో నారా లోకేష్
### -ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిపై తీవ్ర ఆరోపణలు

తొట్టంబేడు, ఫిబ్రవరి 17, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా.లోకేష్ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రారంభించిన యువగలం పాదయాత్ర మొదటి రోజు తొట్టంబేడు మండలంలోని లక్ష్మీపురం గ్రామం నుంచి ప్రారంభమైంది.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు నారా.లోకేష్ కు ఘన స్వాగతం పలికారు.అక్కడ నుండి పాదయాత్ర చేపట్టిన నారా.లోకేష్ తొట్టంబేడు మండలంలోని రామచంద్రపురం గ్రామం వద్ద ప్రజల ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేపై తీవ్రస్థాయిలో ఆరోపణ చేశారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని సుమారు 2 వేల కోట్లు అక్రమంగా సంపాదించారని విమర్శించారు.ఇసుక మాఫియా చేస్తున్నా రని, భూములు కబ్జా చేస్తున్నారని విమర్శించారు. నియోజకవర్గం లో అభివృద్ధి అనేది జరగడంలేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తే శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గం గా తీర్చిదిద్దామని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, జగన్ మోహన్ రెడ్డి సైకో అని విమర్శించారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి జోకర్లా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అక్కడ నుండి సాయంత్రం తిరిగి ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర




శ్రీకాళహస్తి పట్టణంలోని బస్టాండ్ కూడలి వరకు సాగింది.రాజీవ్ నగర్ కాలనీ వద్ద గతంలో ఏర్పాటు చేసిన అర్బన్ హౌసింగ్ గృహాల వద్ద వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు సగం గుండు,సగం మీసాలు తీయించుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు.రాత్రికి శ్రీకాళహస్తిలోనే లోకేష్ బస చేయనున్నారు.శనివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని తదుపరి పాదయాత్ర ప్రారంభించుకున్నారు.ఈ కార్యక్రమం లో తొట్టంబేడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి.మురళి నాయుడు,గోపాలకృష్ణారెడ్డి సతీమణి బృందమ్మ,చక్రాల ఉష తదితురులు పాల్గొన్నారు. పాదయాత్రలో జనం కష్టాలులోకేష్ యువగళం పాదయా త్రకు హాజరైన జనాలు అష్ట కష్టాలు ఎదుర్కొన్నారు. త్రాగునీరు లేక ఎర్రటి ఎండల్లో అలమటించారు.కనీసం వచ్చిన జనాలకు భోజనం సదుపాయం కూడా సరిగా ఏర్పాటు చేయలేదు.దీంతో అనేకమంది ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

## సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన ఆనందవల్లి సమేత అగస్త్యేశ్వర స్వామి



చంద్రగిరి, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : మండల పరిధి. తొండవాడ సమీపంలోని స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి ఆలయంలో శివరాత్రి మహోత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి ఆనంద వల్లీ దేవి అమ్మవారు సింహ వాహనంపై ఆలయం చుట్టూ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జామున అర్చకులు సుబ్రమణ్య స్వామి వారిని మేల్కొలిపి సుప్రభాత సేవ నిర్వహించారు నిత్య పూజలు చేశారు గణపతి హోమం పూర్ణాహుతి సమర్పించారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి అమ్మవారిని సింహ వాహనంపై ఉంచి ఆలయ ప్రదక్షణ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రఘురామిరెడ్డి ,అర్చకులు గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మా సదస్సును భంగం చేయడానికే పాలక పార్టీ సభ
### - దళిత, గిరిజన జేఏసీ ఆగ్రహం




తిరుపతి ప్రెస్ క్లబ్, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : దళిత , గిరిజన జెఏసి రాయలసీమ సదస్సు నేడు 17వ తేదీ స్థానిక బైరాగి పట్టెడ , గంధమనేని శివయ్య భవన్ , ( సిపిఐ ఆఫీసులో) మధ్యాహ్నం 12 గంటలకు జరగాల్సి ఉండగా.. వైకాపా ప్రభుత్వం తమకు అన్యాయం చేయడానికే ఇదే రోజు శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు పద్మావతి మహిళా యూనివర్సిటీ లో విజయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడంలో పాలక పార్టీ దళిత , గిరిజనులలకు ఎంత అన్యాయం చేస్తున్నదో అంటూ ఆర్ . పి. ఐ. దక్షిణ భారత అధ్యక్షులు అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు .. ప్రెస్ క్లబ్లో శుక్రవారం అంజయ్య మాట్లాడుతూ .. ఏ రాజకీయ పార్టీ మునుపెన్నడు చేయని నీచ రాజకీయాలు నేటి రాష్ట్ర పాలక పార్టీ చేస్తున్నదని దుయ్యబట్టారు... దళిత గిరిజనులకు అంబేద్కర్ ఇచ్చిన హక్కుల్ని వైసిపి కాలరాస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు... దీనిపై భారీ ఉద్యమం చేసేందుకు అన్ని సంఘాలు , పార్టీలతో కలిసి ముందుకెళుతున్నట్లు హెచ్చరించారు.. తమ సదస్సుకు రాష్ట్రంలోని ప్రముఖ మేధావులు నేతలు విచ్చేయ నున్నారని తదుపరి కార్యాచరణను ఈ సదస్సులో ప్రకటిస్తామని వెల్లడించారు ... ఈ విలేకరుల సమావేశంలో దళిత గిరిజన జెఏసి కోఆర్డినేటర్ మేళం భాగ్యా రావు తదితరులు పాల్గొన్నారు..

## అత్యంత వైభవంగా శ్రీమంగళ గౌరీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



సిద్ధవటం, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : సిద్ధవటం మండల పరిధి మాధవరం-1 గ్రామంలోని శ్రీఅమరలింగేశ్వరుని ఆలయ సన్నిధిలో నూతనంగా ప్రతిష్టింపబడుతున్న శ్రీ మంగళగౌరీ అమ్మవారికి వేద పండితులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, విగ్రహదాత శ్రీరామదాసు భావనారాయణ ఆయన సతీమణి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో వేదమంత్రాలు నడుమ మంగళ గౌరీ అమ్మవారి విగ్రహ ప్రతిష్టను శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు.అమ్మవారిని ఆలయంలో గత మూడు రోజులుగా వివిధ పూజా కార్యక్రమాలు,హోమాలు నిర్వహించారు.విగ్రహ ప్రతిష్టలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారి ప్రతిష్టలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి దర్శనానంతరం మహిళలకు పసుపు,కుంకుమ, గాజులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని అమరలింగేశ్వరుని ఆల యంలో శనివారం గొప్ప అన్నసంతర్పణ కార్యక్రమాన్ని చేపడుతున్నామని, భక్తులు అన్నసంతర్పణలో పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు మేలు చేస్తున్న కేంద్ర బడ్జెట్
### సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య



వి కోట, ఫిబ్రవరి 17, మనం న్యూస్: కార్మిక,రైతు వ్యతిరేక కేంద్ర బడ్జెట్ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య. ఈ నెల 5 వ తేదీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ కార్మికులకు,రైతుల కు వ్యతిరేకంగా , కార్పొరేట్ శక్తులకు అనుకూల బడ్జెట్ ని వ్యతిరేకించా లని కార్మికుల సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య కోరారు. మండల కేంద్రమైన వి కోటలో శుక్రవారం సిఐటియు మండల అధ్యక్షులు క్రిష్ణ అధ్యక్షత న జరిగిన సమావేశంలో చైతన్య మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 45 లక్షల కోట్ల రూపాయల లో కార్మిక సంక్షేమం గురుంచి పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందని ఆరోపించారు. పెరిగిన ధరలతో పోల్చినప్పుడు కేటాయింపు లు పెరగలేదని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలు కట్టే ఆదాయం కేంద్రానికి పన్నుల రూపంలో కేవలం లక్ష కోట్లు మాత్రమే నని సామాన్య ప్రజలు కట్టే పన్నులు రూ 13 లక్షల కోట్లని పేదల గురించి బడ్జెట్ లోపట్టించుకోక పోవడం ధర్మార్గమని చెప్పారు. ఆహార సబ్సిడీ లో రూ 90 వేల కోట్లు కోత పెట్టిందని, ఎరువుల సబ్సిడీ రూ 50 వేల కోట్లు బడ్జెట్ లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తగ్గించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని దుయ్యబట్టారు. ఉపాధి హామీ పథకానికి భారీ కోతలు విధించిన మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు నిరసనలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దనాసి వెంకటరామయ్య, సిఐటియు జిల్లా నాయకురాలుశ్యామల, మహిళా సంఘం ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి , గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందప్ప, తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి సారిగా అధికారుల పర్యవేక్షణలో శివరాత్రి వేడుకలు



కురబలకోట, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : కురబలకోట మండలం అంగళ్లు మల్లయ్యకొండపై తొలి సారిగా శివరాత్రి వేడుకలు అధికారుల పర్యవేక్షణలో సాగుతున్నాయి. ఇందుకు పకడ్బందీ. ఏర్పాట్లు చేశారు. పూర్వం నుండి ఇక్కడ వేడుకలు జరుగుతున్నాయి. 2002లో ఆలయ కమిటీ చైర్మన్ గా కాకర్ల కృష్ణమూర్తి ఎంపిక కావడంతో ఈ కొండ దశ దిశ మారింది. అప్పటి వరకు పరిసర ప్రాంతాల వారు మాత్రమే వేడుకలకు వచ్చేవారు. ఈయన చైర్మన్ అయ్యాక రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యం ఏర్పడింది. కమ్యూనిటీ భవనాలు ఏర్పాటయ్యాయి. భక్తుల రాకపోకలకు సౌకర్యాలు ఏర్పడ్డాయి. దీంతో ఈ కొండకు చుట్టుపక్కల ప్రాంతాల వారే కాకుండా సుదూర ప్రాంతాల వారు కూడా రావడం పరిపాటిగా మారింది. తొలిసారిగా వివిధ శాఖల అధికారులను కూడా ఈసారి ఈ వేడుకల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. పకడ్బందీగా నిర్వహించడానికి. తహశీల్దారు ఎం. భీమేశ్వరరావు. ఎంపీడీఓ దిలీప్ కుమార్, ఎస్ ఐ సుకుమార్ తదితరులు ప్రజాప్రతినిధులు మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి మార్గదర్శకత్వంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ ఉద్యోగులు, వాలంటీర్లను కూడా భాగస్వామ్యులను చేశారు. ఎప్పటిలా ఈసారి కూడా పోలీసులు పటిష్ఠ, బందోబస్తు ఏర్పాటు చేశారు. మునుపటిలా ఆర్టీసీ బస్సులు నడపుతున్నారు. అధికారయంత్రాంగం రెండు రోజుల వేడుకలను విజయవంతంగా నిర్వహించడానికి సర్వ సన్నందంగా వుంది.

## పిల్లల శక్తిని వారితో పాటే ఎదగనిద్దాం
### డాక్టర్ మాధవి ప్రసాద్



రేణిగుంట, ఫిబ్రవరి 17, మనం న్యూస్ ప్రతినిధి : రెడ్ ఎఫ్ఎం కిడ్స్ ఫెస్ట్ సీజన్ 9వ వారి ఆధ్వర్యంలో కల్చరల్ కార్యక్రమంను ఘనంగా కిడ్స్ ఫెస్ట్ డే ని తిరుపతి పట్టణం శిల్పారామంలో శుక్రవారం 3000 మంది చిన్నారులతో కిడ్స్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాతృత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మాధవిప్రసాద్ పాల్గొన్నారు. ఇందులో విజేతలకు డాక్టర్ మాధవి ప్రసాద్ మాతృత్వ చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ హాస్పిటల్ ఎండి విజేతలకు అవార్డులు బహూకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ మాధవిప్రసాద్ మాట్లాడుతూ వి ద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చాలా చక్కగా ,చిన్నారు లతో చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయం అన్నారు. ప్రతి సంవత్సరం జరిగే కిడ్స్ ఫెస్ట్ కు పాల్గొనందుకు చాలా ఆనం దంగా ఉంది అన్నారు ఇలాంటి కార్యక్రమాలు జరపడం ద్వారా పిల్లలు విద్యార్థులు తమ వారిలోని నైపుణ్యతను పెంపొందించడం కోసం సరైన అవకాశం అని ఇది వారి కృషి మరియు ప్రతిభను ప్రదర్శించడానికి ఒక సందర్భం మాత్రమే కాదు, నిరంతర ప్రోత్సాహానికి నిజమైన సాక్ష్యం అని ఈ సందర్భంగా తెలియజేశారు విద్యార్థుల వారి ఆత్మగౌరవం మరియు మరియు విశ్వాసాన్ని పెంపొందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా ముఖ్యమని ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించడానికి మేము భాగస్వామ్యమైనందుకు చాలా ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినవారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మా నమ్మకం నువ్వే జగన్

### సచివాలయ కన్వీనర్లకు గృహసారథులకు శిక్షణ

తవణంపల్లి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: బంగారుపాలెం. తవణంపల్లి మండల కేంద్రంలోని స్థానిక సప్తగిరి గ్రామీణ బ్యాంక్ పై ఆవరణ నందు పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు గారి ఆధ్వర్యంలో మండలం లోని సచివాలయ కన్వీనర్లకు గృహ సారథులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల మేరకు సచివాలయ కన్వీనర్ల గృహ సారథులు నియమించడం జరిగిందని తెలిపారు. మరొకసారి జగనన్నని ముఖ్యమంత్రి చేయడం మనందరి బాధ్యతని కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితం తప్పక ఉంటుందని మనందరి కోసం ప్రతినిత్యం కష్టపడుతున్న జగనన్నను నేను ప్రత్యక్షంగా చూస్తున్నానని ప్రతి గడపగడపకు నేను వెళుతుండగా జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు మీకందరికీ అందుతున్నాయా అని అడిగినప్పుడు అందరు సంతోషంగా అందుతున్నాయని జగనన్నే మాకు ముఖ్యమంత్రి అని ప్రజలు తెలుపుతున్నారని కరోనా కష్టకాలంలో కూడా మంచి పరిపాలనందిస్తూ అందరికీ భరోసా కల్పించారని కుల మత వర్గ బేధం లేకుండా అందరికి సమాన అవకాశాలు కల్పిస్తూ అవ్వ తాతలకు ఒకటవ తేదీ ఉదయాన్నే పింఛను అందిస్తున్న ఘనత ఆయనదని అక్క చెల్లెమ్మలు ఎవరు కూడా బాధ పడకూడదనే ఉద్దేశంతో మహిళలకు భరోసా కల్పిస్తూ ఈరాష్ట్రానికి జగనన్నఅందిస్తున్న మంచి పరిపాలన చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్చుకోలేక ఇష్టం వచ్చినట్లు వాగుతున్నారని దీనికి నిదర్శనగా జగనన్న ముఖ్యమంత్రిగా చూడాలని ప్రతి ఒక్కరికి తపన కసి ఉండాలని ఆయన తెలిపారు అనంతరం మండల సచివాలయ కన్వీనర్ గా హరికృష్ణ రెడ్డిని నియమించడం జరిగిందని ఆయనకు అనుగుణంగా ప్రతి సచివాలయ కన్వీనర్లు వాలంటీర్లు గృహ సారథులు కలిసి పనిచేయాలని ప్రతి గడపగడపకు వెళ్లి మా నమ్మకం నువ్వే జగన్ అందించిన స్టిక్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి వారితో ముచ్చటగా మాట్లాడి జగనన్న అందించిన పథకాలను




వారికి వివరించి తెలిపిన అనంతరం వారి ఇంటికి స్టిక్కర్లను అతికించాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసే రాబోయే ఎన్నికల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మరల చూడాలని పిలుపునిచ్చారు .అనంతరం కొత్తగా ఎంపికైన మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణ రెడ్డిని సన్మానించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత హరికృష్ణ రెడ్డి జెడ్పిటిసి భారతి మధు కుమార్ వైస్ ఎంపీపీ పట్నం ప్రతాపరెడ్డి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి అరగొండ కిషోర్ రెడ్డి పెదబాబు ఉమామహేశ్వర్ రెడ్డి శరత్ రెడ్డి ఐ శ్రీరామ్ రెడ్డి దూర్వాసులు బాలాజీ గరుడ మురుగ విజయ్ వేలు మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం

● సర్పంచ్ సువర్ణ రాజు



పోడూరు, ఫిబ్రవరి 17, మనం న్యూస్: పోడూరు మండలం పోడూరు గ్రామ పంచాయతీ పరిదిలో గురువారం జల్ జీవన్ మిషన్ పనులలో భాగంగా రాష్ట్ర మాజీ మంత్రి, పశ్చిమ గోదావరి జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు, ఆచంట ఎంఎల్ ఏ చెరుకువాడ శ్రీ రంగనాథ రాజు సహకారంతో మంచినీటి సరఫరాకు పెద్ద వాటర్ ట్యాంక్ నుండి చిన్న టాంక్ కు పైప్ లైన్ వేస్తున్నారు, కాగా అ పనులను సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణ రాజు, ఉప సర్పంచ్ శిలబోయిన జయరామకృష్ణ పరిశీలించారు. తదనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా వాటర్ ట్యాంక్ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ తొందరగా పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి. రవి పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా దేవి వార్షికోత్సవం



అనకాపల్లి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: అనకాపల్లి మండలం: మామిడిపాలెం గ్రామంలో శ్రీ దుర్గాదేవి వార్సి కోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పుర ప్రజలు భక్తులు అమ్మవారి ని దర్శించుకుని తీర్థ ప్రసదాలు స్వీకరించారు ఉత్సవం సందర్భంగా ఎడ్ల బళ్ళు పోటీలు. ముగ్గుల పోటీలు. స్లో సైకిల్ పోటీలు. హన్నింగ్ ఛాలెంజ్ గేమ్. డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఎకువ జాము నుండే భక్తులు మహిళలు అమ్మవారికి శ్రీ సూక్తా పూర్వకంగా పంచామృత కుంకమ అభిషేకాలు సమర్పౌచారు గ్రామస్తులు సహాయ సహకారలతో ఉత్సవాని కి సహకరించిన వాళ్ళందరికీ కమిటీ వారు ధన్యవాదాలు తెలిపారు

## బోలోరా వాహనాన్ని అపహరించుకు పోయిన గుర్తు తెలియని వ్యక్తులు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): గూడెంకొత్తవీధికి చెందిన అబ్ధహీర్ అనే కిరాణా షాపు యజమాని (ఆంధ్రప్రభ విలేఖరి) బోలోరా వాహనాన్ని గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తీసుకొని పోయారు. దీనికి సంబంధించి ఎవరికైనా, ఏమైనా సమాచారం తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్లో గాని ఆయా ప్రాంతాలలో ఉన్న పత్రిక విలేకరులకు గాని తెలియచెయ్యాలని, లేదా 9492641537, 8985234947, 9493202796 ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చెయ్యాలని బాధితుడు కోరారు.


## ఏపీలో గోదావరి ఎలక్ట్రిక్ షోరూమ్ ప్రారంభం

గాంధీనగర్, ఫిబ్రవరి 17, మనం న్యూస్: గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎబ్లూ శ్రేణి ఉత్పత్తుల తయారీదారు, ఇది ఆంధ్రప్రదేశ్ లో తన మొదటి షోరూమ్ ను ప్రారంభించింది. బిఎస్ఈ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విజయవాడకు వచ్చింది. ఈ షోరూమ్ 1200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, సర్వీస్ సెంటర్ సౌకర్యాన్ని కలిగి ఉంది. ఇది విజయవాడలోని ఆటో నగర్ (పంటకాలువ రోడ్)లో ప్రారంభించారు. గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ సీఈవో హైదర్ ఖాన్ మాట్లాడుతూ, 'భారతదేశంలోని దక్షిణ ప్రాంతం ఆటోమోటివ్ పరిశ్రమకు ఒక ముఖ్యమైన కేంద్రంగా ఉండటంలో ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తుందని, విజయవాడలో తమ ఉనికి చాటుకుంటామన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో షోరూమ్ లు ప్రారంభిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఈ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ యజమాని సాంబశివ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీసీ అంతర్జాతీయ ఈవెంట్లకు అధికారిక భాగస్వామిగా పాలీక్యాబ్

గాంధీనగర్, ఫిబ్రవరి 17, మనం న్యూస్: భారతదేశంలో సుప్రసిద్ధ విద్యుత్ ఉత్పత్తుల కంపెనీ పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ (పీఐఎల్) ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మ్యాచ్లకు అధికారిక భాగస్వామిగా వ్యవహరించనుంది. ఈ భాగస్వామ్యంలో భాగంగా పాలీక్యాబ్, ఐసీసీ యొక్క పురుషుల, మహిళల అంతర్జాతీయ ఈవెంట్లకు స్పాన్సర్గా వ్యవహరించనుంది. 2023 సంవత్సరాంతం వరకూ ఈ ఒప్పందం నిలిచి ఉంటుంది. దీనిలో భాగంగా దక్షిణాఫ్రికాలో జరుగనున్న ఐసీసీ ఉమెన్స్ టీ 20 వరల్ కప్, యునైటెడ్ కింగ్డమ్లో జరుగనున్న ఐసీసీ వరల్ టెస్ట్ చాంఫియన్షిప్ ఫైనల్, ఇండియాలో జరుగనున్న ఐసీసీ మెన్స్ క్రికెట్ వరల్ కప్ 2023 ఉంటాయి.

## ఘనంగా స్వామి వారి శాంతి కళ్యాణం



అంతర్వేది, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం నందు బహుళ ద్వాదశి సందర్భంగా స్వామి వారి శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా శుక్రవారం నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అర్చక సిబ్బంది మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దళిత సీఎం సాధన కోసం దళిత గర్జన

గాంధీనగర్, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): దళిత సీఎం సాధన కోసం మార్చి 17 వ తేదీన జరిగే దళిత గర్జన సదస్సును విజయ వంతం చేయాలని సుప్రీం కోర్టు న్యాయవాది వడ్లమూడి కృష్ణ స్వరూప్ పిలుపు నిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో రెండు ప్రధాన కులాలు, రెండు పార్టీలు రాజ్య అధికారాన్ని చేతుల్లో పెట్టుకొని మెజారిటీ దళిత బహుజన ప్రజలను సామాజికంగా, ఆర్ధికంగా రాజికీయంగా తీవ్ర అణిచివేతకు పాల్పడుతున్నారు ఆరోపించారు. దళితులను కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని విమ ర్శించారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు అమురి కృష్ణ స్వరూప్ అన్నారు. రాష్ట్రంలో దళిత ప్రజలను భవిష్యత్ ను కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వా లు రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగ రక్షణ కోసం, దళిత ప్రజల భవిష్యత్ కోసం మేము పోరాటం చేస్తాము అన్నారు. దేశం లో ఏ రాష్ట్రానికి లేని దౌర్భాగ్య స్థితిలో ఆంధ్రప్రదేశ్ ఉందని, రాజదాని లేని రాష్ట్రం ఏపి అని చెప్పారు. దళితులకు చెందాల్సిన వేల కోట్ల రూపాయల ను వారికి దక్క కుండ చేశారని పేర్కొన్నారు. రాజ్యాధకారం నిమ్న జాతుల చేతుల్లో లేనందు వల్ల ఈ జాతులకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. విద్యా, ఉపాధి, ఆరోగ్యం, రక్షణ అంశాలను ఈ ప్రభుత్వాలు , పార్టీలు తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి పదవి దళితుల చేతుల్లో ఉండాలనే ఉద్దే శ్యంతో దళిత బహుజన పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని సూచించారు. తద్వారా చట్టసభలలో అంబేద్కర్ వాదులను పంపించాలని పిలుపునిచ్చారు. ఇందులో బాగంగా మార్చి 17 వ తేదీన వేలాది మంది తో జరిగే దళిత గర్జన మార్చ్ ను విజయవంతం చేయాలని, ఆ బాధ్యత దళిత బహుజన ఓటర్లు పైనే ఉందని అన్నారు. దళితుల సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసి దళిత జాతులకు తీరని ద్రోహం చేశారు అని చెప్పారు. ఈ రాష్ట్రం లో దళితులను ఇంకా ఎన్నాళ్ళు దోచు కుంటారని ప్రశ్నించారు.



దళిత హక్కులు రాజ్యాధికారం తోనే సాధ్యం అని అన్నారు. అది ఇంకా ఎన్నో రోజులు లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత బహుజన పార్టీ నాయకులు మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఫ్రెండ్లీ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ అనే కాన్సెప్ట్‌తో

## వైసీపీ తరఫున ప్రజల మధ్యకు యువ లాయర్



జగ్గంపేట, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం రాజకీయ పరంగా అత్యంత ప్రాధాన్యం సంతరించుకున్న నియోజకవర్గ. ఈ నియోజక వర్గ 1961 లో ఏర్పడిన నాటి నుండి అనేక ప్రముఖులు ప్రాతినిధ్యం వహించారు. మంత్రులుగా కూడా పనిచేశారు. ప్రజారాజ్యం, వైయస్సార్సిపి వంటి పార్టీలు ఇక్కడనే పుట్టి పురుడు పోసుకున్నాయి. ఎంతో ప్రాముఖ్యత కల ఈ నియోజకవర్గము ఎప్పుడు జనరల్ కేటగిరీలో ఉండే అభ్యర్థులేఎం. ఎమ్మెల్యేలుగా గెలుపొందడం జరుగుతూ వస్తుంది. ఈ నియోజకవర్గ మొత్తం ఓటర్లు సుమారు రెండు లక్షల 20 వేల మంది ఉండగా సుమారు లక్ష వరకు వివిధ కేటగిరీలకు సంబంధించిన బీసీ కులస్తులే ఎక్కువగా ఉన్నందున ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికలో ఈసారి జనరల్ ఎలక్షన్ సందర్భముగా బీసీ అభ్యర్థులకు బి ఫారంలు ఇచ్చే పోటీలో నిలబెడతారని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున తనకు ఎంఎల్ఏ టికెట్ కిఅవకాశం ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి ఇచ్చే అవకాశం ఉందని ఇదే నియోజకవర్గం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన యువ లాయర్ చింతలపూడి రమేష్ బాబు తన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు అత్యంత ఉత్సాహముతో పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వమే ఇచ్చే అన్ని పథకాలు ప్రజలకు సక్రమంగా అందుతున్న విధానం ఫలితాలు పొందిన ప్రజల ముఖాలలో కనిపించే ఆనందం తనను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని నిరంతరం గడపగడపకు పార్టీ తరపున నాయకులతో మమేకమై తిరుగుతున్నా నని. ప్రజల ఇబ్బందులను కష్టాలను తెలుసుకొని అధికారులతో తన వంతు గా చేయవలసిన పనులు చేయించి పెడుతూ ఉన్నానని ఆయన తెలియజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే పార్టీలో బి సిఎమ్మెల్యేగా గెలుపొందిన పక్షములో నియోజకవర్గము అంతా కూడా వారానికి ఒక మండలం లో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజా అవసరాలు ఇబ్బందులు అధికారుల సమక్షంలో పరిష్కరించే విధంగా ఫ్రెండ్లీ ఎమ్మెల్యే ప్రజా దర్బార్ అనే కాన్సెప్ట్ తో తిరిగే యోచనలో ఉన్నానని ఆయన తెలియజేశారు.


## ఘనంగా బీఆర్ఎస్ అధినేత జన్మదిన వేడుకలు



గాంధీనగర్, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ 69 వ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాసాబత్తుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన కేసిఆర్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా శ్రీనివాస్ విలేఖరులతో మాట్లాడు తూ రాబోయే ఎన్నికలలో కాబోయే ప్రధాని మంత్రి బిఆర్ఎస్ పార్టీ అదేనేత కేసిఆర్ అని జోస్యం చెప్పారు.

నేటి వరకు కేంద్రం ఏపికి విభజన హామీలు నెరవేర్చలేదని విమర్శించారు. పోలవరానికి నిధులు కేటాయించలేదని, స్టీల్ ప్లాంట్‌ను అమ్మేయడానికి సిద్ధం అయ్యారని వాక్యానించారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లో కి రాగానే రాష్ట్రానికి కావాల్సినవి అన్ని సమకూరుస్తారనీ వెల్లడించారు. అదే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తారనీ చెప్పారు. కేసిఆర్ నాయకత్వం దేశానికి, రాష్ట్రానికి అవసరం అని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దేశం లోని అన్ని ప్రాజెక్టులు కేంద్రం కార్పొరేట్ సంస్థలకు అపజెప్పుతున్నారని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు తోట చంద్ర శేఖర్ పిలుపు మేరకు ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేసిఆర్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బుచ్చినేని వంశీ, వాడపల్లి సతీష్, ఆదినారాయణ, తోటకూర కోటేశ్వరరావు, మహిళా నాయకురాలు మీన తదితరులు పాల్గొన్నారు.

## నాతవరంలో శివరాత్రికి ఏర్పాట్లు పూర్తి




నాతవరం. ఫిబ్రవరి 17 మనం న్యూస్. నాతవరం గ్రామంలో 18 తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని శ్రీ శక్తి పంచాయతన ఆలయ ప్రాంగణంలో శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పుట్టమన్నుతో చేసిన 6అడుగుల భారీ శివలింగాన్ని ఏర్పాటు చేశామన్నారు ఈ శివలింగం భక్తులకు దర్శనమివ్వనుంది. ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు విఘ్నేశ్వరపూజ పుణ్యాహవచనం,కలశ తీర్థం పరిషత్ ప్రాయశ్చిత్తం గోపూజ,మహా జ్యోతిర్లింగార్చన మహాన్యాసం, మహారుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం, భక్తిసంగీత్సోవంతో జాగరణ కార్యక్ర మాలు కోలాటం, శ్రీ సాయి నాట్యభారతి వారిచే క్లాసికల్ డాన్స్ పెర్ఫామెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

### ఇంజనీరింగ్ విభాగంలో నూతన

## ఆవిష్కరణలకుద్దేశించబడిన జాతీయ స్థాయి కార్యక్రమం ప్రారంభం

కాట్రేనికోన, ఫిబ్రవరి 17, మనం న్యూస్: అమలాపురంలో సమీపంలో చెయ్యేరు నందు గల శ్రీనివాసా స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగములో నూతన ఆవిష్కరణలకుద్దేశించబడిన రెండు రోజుల పాటు నిర్వహించే జాతీయ స్థాయి కార్యశాలను కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ జ్యోతి ప్రజ్వలించి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా విశాఖపట్నంకు సంబంధించిన విహన్ ఎలెక్ట్రిక్స్ వ్యవస్థాపకుడు ఎన్ వెంకట రెడ్డి విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పునరుత్పాదక వనరుల వినియోగం అభివృద్ధి చేయాలనీ ఆ దిశగా నూతన ఆవిష్కరణ చేయాలని, అందు లకు ఈ కార్యశాలలు దోహదపడతాయని విద్యా ర్థులకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వాహనాల ప్రాముఖ్యత గురించి వివరించారు.


ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ డివిఎన్ఎస్ వర్మ, కళా శాల ప్రిన్సిపాల్ బి రత్న రాజు, పాలక వర్గ సభ్యులు రమేష్ రాజు, సందీప్‌లు, ఈఈఈ విభాగాధిపతి



ఉదయ భాస్కర్, కళాశాల విభాగాధిపతులు విష్ణు వర్ధన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత ప్రజాస్వామ్యాన్ని భారతీయులే బలోపేతం చేసుకోగలరు

● ఎంపీ విజయసాయిరెడ్డి



విజయవాడ, ఫిబ్రవరి 17, మనం బ్యూరో: భారత ప్రజాస్వామ్యాన్ని భారతీయులే బలోపేతం చేసుకోగలరని బిలియనీర్ ఇన్వెస్టర్ జార్జి సొరోస్ వంటి కుబేరుల జోక్యం అవసరం లేదని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి అన్నారు. సామాజిక మాధ్యమం వేదికగా శుక్రవారం ఈ అంశంపై స్పందించారు. భారత బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీలు ఇప్పుడు చిక్కుకున్న సంక్షోభం భారతదేశంలో సంస్థాగత సంస్కర ణలు రావడానికి దోహదం చేస్తుందని ఇండి యాలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు ఈ పరిణామం ప్రేరేపిస్తుందని భావిస్తున్నానని అన్నారు. అమెరికాకు చెందిన ఇన్వెస్టర్ జార్జి సొరోస్ అన్న మాటలు తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. దేశంలో పార్లమెంటరీ ప్రాజా స్వామ్యాన్ని, ప్రజాతంత్ర వ్యవస్థలను, రాజ్యాం గాన్ని పరిరక్షించుకునే సత్తా భారతీయులకు ఉందని ఈ విషయంలో ఇతరుల జోక్యం, 'సహకారం' అవసరం లేదని అన్నారు. తూర్పు ఐరోపా దేశం హంగరీ నుంచి అమెరికా వచ్చి స్థిరపడిన హెడ్జ్ ఫండ్ మేనేజర్, మహాదాత, షార్ట్ సెల్లర్ అయిన సొరోస్ ఈ విధంగా మాట్లాడడం భారత అంతర్గత ప్రజాస్వామ్యంలో జోక్యం చేసుకోవడమే అవుతుందని అన్నారు. జర్మనీ నగరం మ్యూనిక్ లో ప్రారంభమౌతున్న అంతర్జాతీయ భద్రతా సదస్సుకు ఒక రోజు ముందు ప్రసంగిస్తూ, 'హిండెన్బర్గ్ నివేదికతో అదానీ గ్రూపు కష్టాల్లో పడింది. దీని వల్ల భారత ప్రధాని మోదీ కూడా బలహీనమయ్యే అవకాశం ఉంది, ' అని సొరోస్ జోస్యం చెప్పడం ఏ మాత్రం సబబు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక అంతర్జాతీయ ఇన్వెస్టర్ హోదాలో– హిండెన్ బర్గ్ నివేదికపైనా, అదానీ గ్రూపు కంపెనీల తీరుతెన్నుల పైనా ఏమైనా మాట్లాడే స్వేచ్ఛ సొరోస్ కు ఉందిగాని, అదానీ గ్రూపునకు భారత ప్రధాని మోదీకి, ఇంకా భారత ప్రజాస్వామ్యం నాణ్యతకూ ముడిపెట్టి ఆయన మాట్లాడడం గర్హనీయం. అవాంఛనీయం అని అన్నారు. భారత వ్యాపార దిగ్గజాలు చేసే పొర పాట్లు, నేరాలను విచారించి, వాటిని సరైన మార్గంలో పెట్టే ప్రభుత్వ, రాజ్యాంగ వ్యవస్థలు దేశంలో సమర్థంగా పనిచే స్తున్నాయని గుర్తుచేశారు. 1992లో హర్షద్ మెహతా స్టాక్ కుంభ కోణాన్ని, తర్వాత కేతన్ పారిఖ్ కుంభ కోణాన్ని భారత ప్రభుత్వ నియంత్రణ వ్యవస్థలు తట్టుకుని నిలబడగలిగాయి. ఇలాంటి ఆర్థిక సమస్యలు లేదా సంక్షోభాలను ఇతర దేశాల సహకారం లేదా జోక్యం లేకుండానే ఇండియా పరిష్కరించుకోగలిగిందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థికమాద్యం కొనసాగిన సమయంలో కూడా ఇండియా తన విస్తృత దేశీయ మార్కెట్ కారణంగా నిలబడగలిగిందని, జెట్ స్పీడ్ వేగంతో కోలుకుందని అన్నారు.

## శివరాత్రి ఏర్పాట్లు పరిశీలన



గొలుగొండ, ఫిబ్రవరి 17, మనం న్యూస్: గొలుగొండ మండలం దార మటం శివాలయం సందర్శించిన నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్ కుమార్, రూరల్ సీఐ రమణయ్య, ఎస్ఐ నారాయణరావు, మహాశివరాత్రి సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని, మహిళలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. ఎస్సై నారాయణ రావుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. సిబ్బందిని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని, స్నానాల ఘట్టాలు, ఆయన పరిశీలించారు.50,10 రూపాయలు. క్యూ లైన్లులను ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని దర్శనం బయట నుండే జరగాలని గర్భగుడిలోకి ఎవరికీ ప్రవేశం ఉండకూడదని ఆదేశాలు ఇచ్చారు. కట్టుదిట్టమైన ఏర్పాట్లతో మూడురోజుల జరిగే శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగే లాగా చూడాలని పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లు సత్యనారాయణ, కమిటీ సభ్యులు, భీమిరెడ్డి సత్యనారాయణ, నిద్ర అప్పలనాయుడు ,పూజారి మణి , ఆదుపు రెడ్డి పెంటయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌లో తనిఖీలు, సరియైన పత్రాలు లేక సీజ్



నిడదవోలు, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): నిడదవోలు మండలం నిడదవోలు పట్టణం రాయి పేట ఏరియాలో ఉన్న శ్రీ సూర్య ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నందు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరియు రెవెన్యూ శాఖ అధికారులకు వచ్చిన ఆదేశాల ప్రకారం శుక్రవారం తనిఖీలు నిర్వహించి ఉన్నారు. తనిఖీలలో కొన్ని అనుమతి పత్రాలు లేనందున శ్రీ సూర్య పూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను సీజ్ చేసినట్లు తనిఖీ అధికారులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పి ముత్యా నాయుడు ఎస్వీ లక్ష్మీనారాయణ నిడదవోలు తాసిల్దార్ యమ్ గంగరాజు నిడదవోలు డిప్యూటీ తాసిల్దార్ ఏ సత్యనారాయణ రావు, రాజమండ్రి ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్ శ్రీజ, ఇన్స్పెక్టర్ సీఎం కొవ్వూరు శ్రీనివాసు, స్థానిక రెవిన్యూ అధికారులు ఇంజెటి చిట్టిబాబు సయ్యద్ నయీముద్దీన్ అన్సారీ మహిళా పోలీసు పెంటగంటి మాధురి తదితరులు పాల్గొన్నారు

## సకాలంలో సేవలు అందించాలి




కాట్రేనికోన, ఫిబ్రవరి 17, మనం న్యూస్: సచివాలయంకు పలు సేవలు నిమిత్తం వచ్చే ప్రజలకు సత్వరం సేవలు అందించాలని మండల ప్రత్యేక అధికారి కేజే పాల్ మండలంలోని అందరూాలయం సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కాట్రేనికోన మండల పరిషత్ సమావేశం హాలు నందు సచివాలయం సిబ్బంది అందించే సేవలు పైన రివ్యూ చేయడం జరిగింది ఆయుష్మాన్ భారత్ ఎస్ డి జి సర్వే మరియు సచివాలయంలో పాటించవలసిన విధులు పుస్తకములు వివరములు తెలియజేయడం జరిగింది ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే కామేశ్వరరావు మండల ఇంజనీరింగ్ అధికారి సయ్యద్ ఫకీర్, అందరూ పంచాయితీకార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సూగేపల్లిలో శివరాత్రికి ముస్తాబైన దేవాలయం



బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 17, (మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల పరిధిలోని సుగేపల్లి గ్రామం నందు శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని చన మల్లేశ్వర స్వామి దేవాలయము నందు సుందరీ కరణ కార్యక్రమాలు చేపట్టారు సుదూర ప్రాంతాల నుండి ఈ దేవాలయమునకు భక్తులు విశేషంగా వచ్చి తమ కోరికలు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తుంటారు, ఇచ్చటికి కిలోమీటర్ దూరంలో సమాధుల దగ్గర పంటపొల దగ్గర రాత్రంతా భక్తులు భజన నిర్వహించి స్వామికి విశేష పూజలు నిర్వహించి తన కోరికలను తీర్చుకుంటుంటారు.

మనం



## గజ్జరంలో కంటి వైద్య శిబిరం



తాళ్లపూడి 17 ఫిబ్రవరి (మనం న్యూస్) : హెల్ప్ ఏజ్ ఇండియా వారి సహకారంతో గజ్జరం గ్రామం లో సర్పంచ్ డాక్ట ర్ గండి రాంబాబు ఆధ్యక్షతన పంచా యతీ కార్యాలయం వద్ద నిడదవోలు శ్రీమతి రాజేశ్వరి రామకృష్ణ లయన్స్ నేత్ర వైద్యశాల ద్వారా ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పరీక్షలు అనంతరం కంటి సమస్యలతో భాధపడుతున్న వారిని డాక్టర్ సీఎచ్ నాగరాజు పరీక్షలు చేశారు. అవసరమైన మేరకు వారికి కళ్ళ అద్దాలు, మందులు అందించారు. ఆపరేషన్ కు అర్హులైన 12 మందిని వారి వెహికల్ పై ఉచిత ఆపరేషన్ కి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య సిబ్బంది, సర్పంచ్ రాంబాబుతో పాటు గా వైస్సార్సీపీ నాయకులు వల్లభని శ్రీహరి, కాకర్ల చంద్రశేఖర్ రావు, గన్నిన రత్నజీరావు మరియు గ్రామ వాలంటీర్స్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## 8 మందికి గుర్తింపు కార్డులు మంజూరు




తాళ్లపూడి, 17 ఫిబ్రవరి (మనం న్యూస్) : ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నా కనీసం గుర్తింపు కార్డు సైతం పొందలేని స్థితిలో తాళ్ళపూడి యానాది కాలానికి సంబంధించిన 8 మంది వ్యక్తులకు అధికారులు, స్థానిక వైకాపా నాయకులు కృషి ఫలితంగా ఓటర్ కార్డులు మంజూరు అయ్యాయి. వైకాపా కు చెందిన గూడా విజయరాజు రెండు సంవత్సరాలు క్రితం గుర్తింపు కార్డులు లేక సంక్షేమానికి దూరంగా ఉండి పోయారని, మీడియా ద్వారా అధికారుల దృష్టికి తెచ్చారు. ఫలితంగా 8 మంది కి మంజూరైన ఓటర్ కార్డులు ను శుక్రవారం అంద చేసారు. తాళ్ళపూడి కి చెందిన వైకాపా బిసి నాయకులు నక్క చిట్టిబాబు, ఏ.ఎస్.ఓ జోడల వెంకట్, సచివాలయ ఉద్యోగి, బి.ఎల్.ఓ జి. గణేష్, వాలేంటీర్ దివాకర్ తదితర పాల్గొనగా, కాలనీ ప్రతినిధి సింహాచలం మాట్లాడుతూ ఓటర్ కార్డుల కై కృషి చేసిన అధికారులకు నాయకులకు ధన్యవాదములు తెలిపారు. రేషన్ కార్డు, ఇతర సంక్షేమాలని అందించాలని కోరారు.

## చిర్రయాణం ఘటనపై కేసు నమోదు

కాట్రేనికోన ఫిబ్రవరి 17 మనం న్యూస్: మండల పరిధిలోని మత్స్యకార గ్రామం చిర్రా యానం గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టిన ఘటనపై అమలాపురం డి.ఎస్.పి ఆధ్వర్యంలో గురువారం గ్రామం లో విచారణ చేపట్టిన పోలీసులు ఐదుగురు యువకులపై ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ శ్రీనివాస్ తెలియజేశారు బాధితురాలిని ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రిలో కాట్రేనికోన తాసిల్దార్ బి మృత్యుంజయరావు, కాట్రేనికోన ఎంపీడీవో కే కామేశ్వరరావు, అంగన్వాడి సూపర్వైజర్లు పరామర్శించినట్లు వారు తెలిపారు బాలిక తల్లిదండ్రులతో వారు మాట్లాడారు.

## వైసీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌ను గెలిపించండి

### ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



గూడెం కొత్తవీధి.ఫిబ్రవరి 17(మనం న్యూస్) ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజు సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి కోరారు.ఈ సందర్భంగా ఆమె మీడి యాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల పట్టబద్రులందరూ జగ న్మోహన్ రెడ్డి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థికే మద్దతిచ్చి గెలిపిస్తారని దాని ద్వారా గిరిజన ప్రాంతం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నామని అన్నారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ప్రతి మారుమూల ప్రాంతానికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థుల గెలుపు రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు అందించటానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చినట్టు ఉంటుందని కావున పట్టభద్రులు సీతం రాజు సుధాకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఈనెల 21న జాబ్ మేళా

కాట్రేనికోన ఫిబ్రవరి 17 మనం న్యూస్ : వికాస ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ మంగళవారం సిద్ధార్థ డిగ్రీ కాలేజీ నందు జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ప్రాజెక్టు డైరెక్టర్ కే లచ్చా రావు తెలియజేశారు బీఎస్సీ కెమిస్ట్రీ, బీ జెడ్ సి, ఎంపీసీ, సి బి జెడ్ గ్రూపులకు చెందిన 2017 నుండి 2022 సంవత్సరంలో ఉత్తీర్ణులైన పురుష అభ్యర్థులు వీటికి అర్హులని ఆయన తెలిపారు. నెలకు 17,000 జీతంతో పాటు భోజనం వసతి మరియు రవాణా సౌకర్యం ఉంటుందని తెలిపారు నిట్ ఐసిఐసిఐ బ్యాంకులో రిలేషన్షిప్ మేనేజర్ సీనియర్ ఆఫీసర్ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైన 25 సంవత్సరాల లోపు అభ్యర్థులు అర్హులని వీరికి సంవత్సరానికి 2.8 నుండి 3.1, లక్షల వరకు జీతం ఉంటుందన్నారు ఆసక్తి కలిగిన అభ్యర్థులు 21వ తేదీ సిద్ధార్థ డిగ్రీ కళాశాల నందు హాజరు కావాలన్నాం

## భాకరాపేటలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

సిద్ధవటం, ఫిబ్రవరి 17, మనం న్యూస్: గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు పేర్కొన్నారు.మండల పరిధిలోని భాకరాపేట గ్రామంలో డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు .డిఎంహెచ్వో నాగరాజు మాట్లాడుతూ..ఇంటి పరిసర ప్రాంతాల్లో మురికి నీరు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మురికి నీరు నిల్వ ఉంటే దోమలు పెరుగుతాయని అన్నారు. దోమలు కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి రోగాలు దరిచేరుతాయన్నారు. చెత్తాచెదారాలు రోడ్డుపైన వేయకుండా ఊరికి దూరంగా తీసుకువెళ్లి వేయాలన్నారు. గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు ఎప్పటికప్పుడు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి తగు చికిత్స అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాధవరం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ శివకుమార్,సూపర్వైజర్లు జ్యోతికల,నాగవల్లి, జయమ్మ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పక పాటించాలి

### జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: జిల్లాలో పట్టబద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులకు సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయతో కలిసి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆర్డీవోలు తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ, ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.





మార్చి 13వ తేదీన జరిగే ఈ ఎన్నికలలో ఎటువంటి చిన్నపాటి సమస్యకు తావు లేకుండా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎన్నికలు జరిగే మండలాలకు సెన్సిటీవ్, హైపర్ సెన్సిటీవ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి తగు చర్యలు చేపట్టాలని ఆర్డీవోలకు సూచించారు. పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ఓటింగ్ ప్రక్రియకు సంబంధించి పోలింగ్ సామాగ్రి, స్ట్రాంగ్ రూము, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ కౌంటర్లు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్ల విషయంలో పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల మోడల్ కోడ్ ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సెన్సిటీవ్, హై సెన్సిటీవ్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఆయా కేంద్రాలకు తగు భద్రతా సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి వీడియోగ్రాఫర్, మైక్రో అబ్సెర్వర్ లను, రూట్ ఆఫీసర్లు, సెక్టోరల్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లను నియమించాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించేవారు గతంలో నిర్వహించిన ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ స్టేషన్ల వారీగా అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ సత్యనారాయణ, ఆర్డీవోలు రాయచోటి, మదనపల్లె, రంగస్వామి, మురళి కలెక్టరేట్ ఏవో బాలకృష్ణ, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టిసీమ ఉత్సవానికి ఏర్పాట్లు పూర్తి



పోలవరం, 17 ఫిబ్రవరి (మనం న్యూస్): మహాశివరాత్రి ఉత్సవాలకు పట్టిసీమ వీరభద్ర స్వామి ఆలయం వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు రాజమండ్రి ఆర్ జె సి అధికారి సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం పట్టిసీమ క్షేత్రాన్ని సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. ఆలయ ఈవో సంగమేశ్వర శర్మ. ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ శనివారం త్రయోదశి శివరాత్రి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని అంచనా వేయడం జరిగిందని తెలిపారు. దానికి అనుగుణంగా క్యూలైన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉచిత మరియు 20 రూపాయలు 50 రూపాయలు 300 రూపాయలు దర్శనం టిక్కెట్లు ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా బార్కెట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఆలయ ప్రాంగణం వద్ద మీడియా పాయింట్ ఆరోగ్య కేంద్రం సమాచార కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఏ అవసరం వచ్చిన సంప్రదించాలని కోరారు. త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగు నీరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులు కూడా నీటి మీద ప్రయాణం కాబట్టి తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఉత్సవాల ప్రత్యేక అధికారి కే ఎన్ వి డి వి ప్రసాద్, ఆలయ కార్యనిర్వాహక కార్యదర్శి సంఘమేశ్వర శర్మ తదితరులు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## యుద్ధ ప్రాతిపదికన రోడ్డు మరమ్మత్తు పనులు

### మనం కథనానికి స్పందన



కాట్రేనికోన ఫిబ్రవరి 17 మనం న్యూస్ : మండల పరిధిలోని పల్లంకుర్రు నుండి బలుసు తిప్ప వరకూ ఉన్న అర్ అండ్ బి రోడ్డు గొల్లగరువు నుండి రామాలయం పేట, బలుసు తిప్ప వరకు పూర్తిగా అధ్వాన్నంగా తయారయ్యింది రామాలయం పేట సమీపంలో రోడ్డు పంట కాలువ లోకి సైతం జారిపోతుంది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో మనం దినపత్రికలో జనవరి 31 వ తారీఖున పట్టించుకోకుంటే ప్రమాదమే పంట కాలములోకి జారుతున్న రోడ్డు శీర్షికతో వార్త ను ప్రచురించడం జరిగింది సమస్యపైన ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు రోడ్డును అర్జెంటు మరమ్మత్తు ల కింద పనులు చేసేందుకు సుమారు 32 లక్షల 50 వేల రూపాయల ఖర్చుతో నిధులు మంజూరు చేయించారు.1200 మీటర్ లు పొడవు 100 ఎంఎం తిక్ వెట్ మిక్స్ వేసిరోలింగ్ చేసిన అనంతరం శుక్రవారం 20 ఎంఎం మందంతో తారు లేయర్ వేసే పనులు చేపట్టారు. సందర్భంగా అర్ అండ్ బిజె ఈ రమేష్ బాబు మాట్లాడుతూ శాంక్షన్ వరకు పనులు చేస్తున్నామని మిగిలిన ప్రాంతానికి అంచనాలు పంపామని అనుమతులు రాగానే పనులు చేస్తామని, ప్రస్తుతానికి ఇబ్బందిగా ఉన్న ప్రాంతాన్ని జేసీబీ తో చదును చేస్తున్నామన్నారు.

# ఏడాదిలో 143 కోట్లతో ఏం చేశారు?

### పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె రోజాకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ బహిరంగ లేఖ

గాంధీనగర్, ఫిబ్రవరి 17, మనం న్యూస్: గత ఏడాది కాలంలో రూ. 143 కోట్లతో ఏం చేశారో వెల్లడించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ రాష్ట్ర మంత్రి ఆర్.కే. రోజాకు బహిరంగ లేఖ రాశారు. 'గతేడాది ఫిబ్రవరిలో ఏపీటీడీసీ బర్మ్ పార్కును తాకట్టు పెట్టి తీసుకున్న 143 కోట్ల సొమ్ము ఏమైంది? అభివృద్ధి పనులు చేపట్టారా.. పనుల పురోగతిపై ప్రజలకు వివరణ ఇవ్వాలి' అంటూ పలు ప్రశ్నలతో కూడిన బహిరంగ లేఖను పర్యాటక శాఖా మంత్రి రోజా, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ భార్గవ్, పర్యాటక శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె కన్నబాబు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారిణి బి జయ రాణిలకు అధికారిక ఈ-మెయిల్, రిజిష్టర్ పోస్ట్, అధికారిక సామాజిక మాధ్యమాల ద్వారానే కాకుండా మీడియా సమక్షంలో కొన్ని ప్రశ్నలతో పెందుర్తి శ్రీనివాస్ బహిరంగ లేఖను విడుదల చేశారు. లేఖలోని అంశాలకు పారదర్శకంగా జవాబులు ప్రజలకి తెలియజేయాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, పొనుగుపాటి వెంకట చిన సుబ్బయ్య, సురభి బాలు ప్రసాద్, ధనేకుల వెంకట సుబ్బారావు, సయ్యద్ కరీముల్లా, అద్దేపల్లి శివ పాల్గొన్నారు.




## ఎఫ్‌జీ డ్రైవింగ్ స్కూల్ ప్రారంభంలో ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానంలు



రాయచోటి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: రాయచోటి పట్టణంలోని చిత్తూరు మార్గంలో మహారాజ పైపుల ఫ్యాక్టరీ సమీపంలో కరమల ఫైజుల్లా చే నూతనంగా ఏర్పాటైన ఎఫ్ జి డ్రైవింగ్ స్కూల్ ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, శాసన మండలి డిప్యూటీ చైర్ పర్సన్ జకీయా ఖానం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఆలీ నవాజ్ ఖాన్,బేపారి మహమ్మద్ ఖాన్, కొలిమి హారూన్, రిటైర్డ్ ఎస్ ఈ ఫజుల్ ఇలాహి, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, రహంతుల్లా,అలీ షేర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎరువుల షాపుల ఆకస్మిక తనిఖీ



మైదుకూరు, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : మండలపరిధిలోని ఎరువుల షాపులనుబద్వేలు వ్యవసాయ డివిజను సహాయ వ్యవసాయ సంచాలకులు యం. నాగరాజు, అకస్మిక తనిఖీచేశారు. మైదుకూరు మండల కేంద్రంలో 3 షాపులను,నంద్యాలం పేటలో 3 షాపులు మొత్తం 6 షాపులను తనిఖీ చేసి స్టాకు రిజిస్టర్, బిల్స్, ఇన్వాయిస్,లైసెన్సులు, వాటి కాల పరిమితి, (ఫాం-'ఓ',)స్టాకుబోర్డు, ధరల బోర్డు, ఈ- (పిఓఎస్) మెషిన్,గోడౌన్ ను తనిఖీ చేసి పలు సూచనలు చేయడం జరిగింది.లైసెన్సు, లను దుకాణంలో రైతులు చూచేలా అతికించాలి. అధీకృత సంస్థల నుండి మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలి. రైతులకు తప్పని సరిగా కొన్న ఎరువులకు రసీదు ఇచ్చి వారి పూర్తివివరాలు ఆధార్, మొబైల్ నెం, గ్రామం, మండలంవంటి వివరాలు నమోదు చేయాలి అని తెలియజేశారు.3 డీల్లాకు కొన్న ఉత్పత్తులకు ('తేజా శ్రీవ')నోటీసులు ఇవ్వడం జరిగింది.రైతులు నిబంధనల మేరకు వ్యాపార లావా దేవీలు నిర్వహించాలి. గరిష్ఠ అమ్మక ధర కంటే ఎక్కువ ధరకు అమ్మరాదు. నాణ్యమైన ఎరువులనుమాత్రమే అమ్మాలి. ఈకార్యక్రమం తనిఖీలోపి. ప్రసన్న,మైదుకూరు మండల వ్యవసాయ అధికారి,పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలకు వెన్నుదన్నుగా స్వచ్ఛంద సంస్థలు



అభినందనీయంగాలివీడు, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థుల చదువులు,మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా సచ్చంద సంస్థలు ముందడుగు వేశాయి. అందులో భాగంగా బెంగుళూరు వారి అపోటెక్స్,యునైటెడ్ వే,మనం సంస్థ సభ్యుల సహకారంతో గాలివీడు మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో రూ.9.5 లక్షలతో ఏర్పాటు చేసిన స్టెమ్ ల్యాబ్,ఆర్వో ప్లాంట్,13 కుళాయిలతో ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ ను ప్రధానోపాధ్యాయురాలు నిర్మల ఆధ్వర్యంలో ఆయా సంస్థల ప్రతినిధులు యోగాంజనేయ రెడ్డి,వైవిఎస్ ప్రకాష్,పద్మావతి,సర్పంచ్ లక్ష్మీదేవమ్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ వివిధ స్వచ్ఛంద సంస్థలు సేవాదృక్పదంతో నిధులను వెచ్చించి విద్యార్థులకు ఉపయోగకరమైన ఆధునిక సాంకేతిక సౌకర్యాలు కల్పించడం అభినదనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సంధ్య,భూషణ్ రెడ్డి,కాశీ విశ్వనాథ రెడ్డి,శ్రీనువాసులు,ఆర్షద్ షేక్షావలి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## అందరితో కలిసిపోయి కలివిడిగా ఉన్న మా చిన్నమ్మ మృతి బాధాకరం




కడప, ఫిబ్రవరి 17, మనం న్యూస్ : ఖాజీపేట మండలం, దుంపలగట్టు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నేత, పుష్పగిరి దేవస్థానం మాజీ చైర్మన్ కీర్తిశేషులు రెడ్యం లక్ష్మి రెడ్డి సతీమణి, మా చిన్నమ్మ శ్రీమతి రెడ్యం ఓబులమ్మ (69) శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందడం దురదృష్టకరమని తెదేపా ఆవిర్భావ రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. దుంపలగట్టు లోని ఓబులమ్మ స్వగృహంలో ఆమె మృతదేహంపై రెడ్యం దంపతులు పూలమాలవేసి, ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తపరిచారు. రెడ్యం సోదరులు, రెడ్యం కుటుంబమంతా వెళ్లి సంతాపం ప్రకటించారు. అందరితో కలిసి పోయి కలివిడిగా, శుభ కార్యక్రమాలలో అందరికంటే ముందు సంతోషంగా ఉండే మా పిన్నమ్మ ఆకస్మికంగా మృతి చెందడం అత్యంత బాధాకరం అని ఆవేదన వ్యక్తపరిచారు. రేపు (శనివారం) ఉదయం అంత్యక్రియలు జరగనున్నట్లు రెడ్యం పేర్కొన్నారు.

# పీలేరు వద్ద జరిగిన అంబులెన్స్ ప్రమాద బాధితులకు మండిపల్లి ఆపన్న హస్తం

### బాధితుల చికిత్స నిమిత్తం రూ.50,000/- లు మత గురువుకు అందజేత

### ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను సైతం మీ వెంట ఉంటానని సర్ఖాజి కి మండిపల్లి హామీ

రాయచోటి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: పీలేరు వద్ద గత సోమవారం ఆంబులెన్స్ ప్రమాదానికి గురైన ఆంబులెన్స్ డ్రైవర్, అందులో చికిత్స కోసం వెళుతున్న ఇద్దరు మహిళలకు అత్యవసర పరిస్థితుల్లో వేలూరు సి.యం.సి. లో చికిత్స నిమిత్తం డబ్బులు అవసరం ఉండటంతో రాయచోటి ముస్లిం మత గురువు, రాయచోటి సర్ఖాజి కోరడంతో రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి వెంటనే స్పందించి బాధితుల సహాయార్థం తన వంతు ఆర్థిక సహాయంగా రూ. 50,000/- లు రాయచోటి ముస్లిం మతగురువును స్వయంగా కలిసి అందజేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బాధితులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ కులమతాలకు అతీతంగా వారికి సేవచేస్తున్నానని, నా ప్రాణం ఉన్నంత వరకు ప్రజాసేవ చేస్తూనే ఉంటానని మండిపల్లి అన్నారు. అనంతరం ముస్లిం మతగురువు స్వగృహంలో బాధితులందరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి చేరాలని కోరుతూ సర్ఖాజీ, ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో మండిపల్లి పల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అలాగే బాధితులకు సహాయం అందించిన రామ్ ప్రసాద్ రెడ్డిని ముస్లిం మత గురువు ఆశీర్వదించారు. అలాగే ప్రజలందరూ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు చేశారు. మరిన్ని డబ్బులు అవసరమైతే సమకూరుస్తానని ఆయన మత గురువుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ.. ప్రజలందరూ నాకు రెండు కళ్ళలాంటీ వారని అత్యవసర పరిస్థితుల్లో



నిత్యం ప్రజల వెంటే ఉంటానని, సి.యం.సి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారందరూ పూర్తి ఆరోగ్యంతో ఇంటికి చేరాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## శ్రీసిటీని సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి




శ్రీసిటీ, ఫిబ్రవరి 17, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ చేనేత మరియు జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ప్రెసిడెంట్ సతీష్ కామత్ (ఆపరేషన్స్) ఆమెకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక ప్రగతి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల అనుకూల వాతావరణంతో పాటు ఇక్కడ ఏర్పాటైన వస్త్ర పరిశ్రమలు గురించి వివరించారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సునీత, ముఖ్యంగా సురక్షితమైన వాతావరణంలో మహిళలకు పెద్దఎత్తున ఉపాధి కల్పిస్తున్న తీరును ప్రశంసించారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలతో పాటు జెన్ లెనిన్, ఎం ఎస్ ఆర్ గార్మెంట్స్ పరిశ్రమలను ఆమె సందర్శించారు. ఆయా పరిశ్రమలలో తయారవుతున్న వస్త్ర ఉత్పత్తులతో పాటు కార్మికుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్య కార్యదర్శి పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఆమె పరిశీలనలు, సూచనలు తమకెంతో విలువైనది అన్నారు. తరచూ ప్రభుత్వ ఉన్నతాధికారులు శ్రీసిటీని సందర్శించి పారిశ్రామిక అభివృద్ధికి సహకరించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారికి వెండి మకర తోరణము విరాళము




కదిరి, ఫిబ్రవరి 17మనం న్యూస్: ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శ్రీస్వామి వారి గర్భాలాయ ముందుభాగమున సుమారు 50 కెజిల వెండితో తయారిచేసిన మకరతోరణామును బెంగళూరు వాస్తువ్యులైన శ్రీమతి. లక్ష్మీమమ్మ వారి కుమారుడు మంజూనాథ్, కోడలు మహేశ్వరి మరియు కుటుంభ సభ్యులు దేవస్థానము కు ఆలయ కమిటీ చైర్మన్ జెరిపిటి గోపాలకృష్ణ, ఆలయ సహాయ కమిషనర్ గురు ప్రసాద్, ప్రధాన అర్చకులు శ్రీ.ఎ.వి.నరసింహచార్యులు, శ్రీ.ఎ.డి.పార్ధసారథిచార్యులు, సమక్షమున దేవస్థానమునకు కానుకగా సమర్పించరు. దాతలకు స్వామి, అమ్మవారి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి చిత్ర పటము, శేషవస్త్రము ప్రసాదములు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ పిఆర్ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు,

## ఫోక్సో కేసులో ఒకరికి ఐదేళ్ల జైలు శిక్ష.రూ. 2వేల జరిమానా: జిల్లా ఎస్పీ

అనంతపురం, ఫిబ్రవరి 17 మనం న్యూస్ : పుట్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన ఫోక్సో కేసులో ఒకరికి ఇదేళ్ల జైలు శిక్ష, రూ. 2వేల జరిమాన విధిస్తూ అనంతపురం ఫోక్సో కేసుల స్పెషల్ కోర్టు జడ్జి టి. రాజ్యలక్ష్మి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ ఘటనపై పుట్లూరు పోలీసు స్టేషన్లో 15న సెక్షన్ 376 511, 452, 506 క్రింద పోక్సో కేసును నమోదు చేశారు. సి.ఐ మల్లికార్జున గుప్తా దర్యాప్తు చేపట్టి ఈ కేసులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అన్ని కోణాల్లో ఈ కేసును సమగ్రంగా విచారించిన జడ్జి నిందితుడు రాజగోపాల్ రెడ్డికి ఇదేళ్లపాటు జైలుశిక్ష, రూ. 2 వేల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా దర్యాప్తు అధికారితో పాటు ప్రాసిక్యూషన్ తరుపున వాదించిన స్పెషల్ పిపి విద్యాపతి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మయ్యలను జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి అభినందించారు.

## అన్నదాన కార్యక్రమానికి 20వేల రూపాయలు అందజేసిన

### తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు



సింగనమల, ఫిబ్రవరి 17 మనం న్యూస్ : గ్రామంలో చిన్నకాల వీధి లోని (భవాని శంకరుడు) శివాలయం నందు మహాశివరాత్రి సందర్భంగా సింగనమల శివాలయంలో అన్నదాన కార్యక్రమానికి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు 20వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ... సింగనమల మండల ప్రజలకు ఆ పరమశివుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్, మాజీ ఎంపిటిసి కుల్లాయప్ప, యం.ఆదినారాయణ, బీసీ సెల్ అధికార ప్రతినిధి బండి పరుశురాం, బీసీ సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, కాయల సురేష్ యాదవ్, నార్పల మండల నాయకులు, రంగాపురం శ్రీరాములు, శివరామకృష్ణ, తిప్పన్న, శింగనమల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణ,ముంతావెంకటేష్,గడ్డం నారాయణ, రాజుబాబు, జడేజా, శంకర్ నారాయణ, ఐటిడిపి చాంపియన్ ముని, కాయల బాలక్రిష్ణ , మెండెంశివ,బాబావలి,సర్ఫ్రాజ్,తదితరులు పాల్గొన్నారు

# శివరాత్రి జాగారం, ఉపవాసం ఎందుకు చేస్తారో తెలుసా ?

### - నేడే మహాశివరాత్రి పర్వదినం





మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్: మహా శివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవ క్షేత్రాలన్నీ శివ నామ స్మరనతో మారుమోగిపోతున్నాయి. శివారాధనలో లింగరూపంలో పూజిస్తారు. ప్రతి లింగంలోనూ శివుని జ్యోతి స్వరూపం వెలుగుతుందని నమ్మకం. వీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ప్రధానమైనవి. మహాశివరాత్రి పర్వదినాన శివాలయాల్లో భక్తుల రద్దీ కనిపిస్తుంది. అభిషేకాలు , పూజలతో పరమశివుని ఆరాధిస్తారు. దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఈ విశిష్ట దినాన రోజంతా ప్రత్యేక పూజలు జరుపుతారు. రాత్రి కూడా దేవాలయాలు తెరిచే ఉంటాయి. పూజలు , భజనలతో శివనామం మారుమోగుతుంటుంది. ఈ పర్వదినాన లింగాష్టకం , శివ పంచాక్షరి జపిస్తారు. దీపారాధన చేసి , భక్తిప్రపత్తులతో రుద్రాభిషేకం చేస్తారు. శివపార్వతుల కల్యాణం చేస్తారు. రోజంతా పరమేశ్వరుని ప్రార్ధనలతో , చింతనలో గడిపి , రాత్రి జాగారం చేస్తారు. శివరాత్రి పర్వదినానికి ఉపవాసం, జాగారం ముఖ్యం.

₹అసలు శివరాత్రి విశిష్టత ఏమిటి ? ఆ రోజు ఉపవాసం ఎందుకుంటారు ? జాగారం ఎందుకు చేస్తారు ? జాగారం ఎవరు ఎప్పుడు ప్రారంభించారు ?₹ అంటే దానికి ఒక కథ ఉంది. అమృతం కోసం దేవదానవులు క్షీరసాగర మథనం చేశారు. అప్పుడు అమృతం కంటే ముందు హాలాహలం పుట్టింది. హాలాహలాన్ని అలాగే విడిచిపెట్టేస్తే అది ముల్లోకాలనూ దహించేసే ప్రమాదం ఉండటంతో దేవదానవులందరూ భయాందోళన చెందారు. హాలాహలం బారి నుంచి లోకాలను రక్షించాలంటూ మహాదేవుడైన శంకరుడిని శరణు వేడారు. లోక రక్షణ కోసం ఆ గరళాన్ని తానే మింగి , గొంతులో బంధించి అలా గరళకంఠుడయ్యాడు. హాలాహల ప్రభావానికి శివుడి కంఠం కమిలి , నీలంగా మారడంతో నీలకంఠుడిగా పేరుపొందాడు. గరళాన్ని గొంతులో బంధించడం వల్ల అది శివునిలో విపరీతమైన తాపాన్ని పుట్టించసాగింది. ఆ తాపాన్ని తగ్గించుకోవడానికి క్షీరసాగర మథనంలో పుట్టిన చంద్రుడిని తలపై ఉంచుకున్నాడు. నిరంతర తాపోపశమనం కోసం గంగను కూడా నెత్తిన పెట్టుకున్నాడు.అయినా శివుడిని హాలాహల తాపం ఇబ్బంది పెడుతూనే ఉంటుందట. అందుకే భక్తులు నిత్యం శివలింగానికి అభిషేకం చేస్తూ ఉంటారు. హాలాహలం మింగినప్పుడు దాని ప్రభావానికి శివుడు మూర్ఛిల్లాడట. ఆందోళన చెందిన దేవతలు శివుడికి మెలకువ వచ్చేంత వరకు జాగారం చేశారట. అందుకే ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాసం చేసి , జాగారం ఉంటారు. జాగారం ఉన్న సమయంలో శివనామ సంకీర్తనతోనూ , జప ధ్యానాలతోనూ కాలక్షేపం చేస్తారు. ఇదంతా మహాశివరాత్రి పర్వదినానికి గల పౌరాణిక నేపథ్యం. నిజానికి శివారాధన పురాణాలకు ముందు నుంచే ఉనికిలో ఉంది. సమాచార సేకరణ: కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.

## మదనపల్లె ఇస్తిమా ఏర్పాట్లును పరిశీలించిన ఎంఎల్‌ఏలు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ భాష





రాయచోటి, ఫిబ్రవరి 17, మనం న్యూస్: ఈ నెల 18,19 తేదీ లలో మదనపల్లెలో జరిగే ఇస్తిమా ఏర్పాట్లను శుక్రవారం వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాయచోటి ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మదనపల్లె ఎంఎల్‌ఏ నవాజ్ బాషలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌ఏలు శ్రీకాంత్ రెడ్డి, నవాజ్ బాష లు మాట్లాడుతూ రెండు రోజుల పాటు మదనపల్లె లో అత్యంత పవిత్రంగా, భక్తి శ్రద్దలతో జరిగే ఇస్తిమా కార్యక్రమానికి దాదాపు రెండు లక్షల మంది రానున్నారన్నారు. దైవభక్తి, క్రమశిక్షణ, శ్రమతో ఏర్పాట్లు చేయడంతో పాటు ఆరోగ్య శిబిరాలు, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు, కొరత లేకుండా సమన్వయంతో కార్యక్రమాలు చేస్తుండడం హర్షదాయకమన్నారు. ప్రపంచ మానవాళికి శాంతి కలగాలని,ఇస్తిమాలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్లా దేవుడి కరుణా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, బేపారి మహమ్మద్ ఖాన్, జాకీర్, గౌస్ ఖాన్, రియాజుర్ రెహమాన్, ఇర్షాద్,సున్నా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ రాత పరీక్షలకు భద్రతా ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి.



అనంతపురం. ఫిబ్రవరి 17 మనం బ్యూరో అనంతపురం, పరిసర ప్రాంతాలలో ఈ నెల 19 న నిర్వహిం చనున్న ఎస్.ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లి తెలిపారు.పోలీసులు, జెఎన్టీయు అధికారులతో కలసి ఆయన శుక్రవారం స్థానిక జె. ఎన్. టి.యు. పరీక్షా కేంద్రం, స్ట్రాంగు రూంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్. పి.పక్కీరప్ప కాగినెల్లి మాట్లాడుతూ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు... మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగనున్నాయన్నారు.అనంతపురం నగరం, పరిసర ప్రాంతాలో 20 పరీక్షా కేంద్రాలలో మొత్తం 13,423 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారన్నారు.ఐదు రూట్లుగా విభజించి బందోబస్తే ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో రూటుకు ఒక్కో డీఎస్పీ ఇన్చార్జిగా వ్యవహారిస్తారన్నారు.పరీక్షా కేంద్రం వద్ద సి.ఐ లేదా ఎస్సై బందోబస్తును పర్యవేక్షిస్తారన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్ తో పాటు ఏదేని గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు.పరీక్షా కేంద్రానికి గంట ముందే అభ్యర్థులు హాజరు కావాలన్నారు. ఒక్క నిముషం ఆలస్యమైనా అనుమతించేది లేదన్నారు.మొబైల్స్ ,ఇతర డిజిటల్ పరికరాలు తీసుకురాకూడదన్నారు.మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్.పి. హెచ్చరించారు.ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. పరీక్షలు సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఏ.హనుమంతు, అనంతపురం డీఎస్పీ జి.ప్రసా దరెడ్డి, ఒన్ టౌన్ సి.ఐ రవిశంకర్ రెడ్డి, జె ఎన్ టి యు అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పర్యవేక్షణకు ప్రత్యేక టీమ్‌లు

**ఎంపీడీవో నేతృత్వంలో మండలానికో పర్యవేక్షణ టీమ్ ఏర్పాటు.**

**39 టీములు, 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు.**

**జిల్లా కలెక్టర్ (ఎఫ్.ఏ.సీ) కేతన్ గార్గ్**




అనంతపురము. ఫిబ్రవరి 17 మనం న్యూస్ ప్రతినిధి: జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ కేతన్ గార్గ్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 09న ఎన్నికల షెడ్యూల్ విడుదల అయ్యిందన్నారు.అప్పటి నుంచీ ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా టీమ్ లు ఏర్పాటు చేశామన్నారు. ఎంపీడీవోల నేతృత్వంలో మండలానికొక టీమ్ ఏర్పాటు చేశామన్నారు. మునిసిపాలిటీలతో కలుపుకుని జిల్లాలో మొత్తం 39 టీములు నిరంతరం కోడ్ అమలును పర్యవేక్షిస్తున్నాయ న్నారు. ఇవిగాక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 8 ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేసామన్నారు. ప్రశాంతంగా కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని ఇంచార్జ్ కలెక్టర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఇప్పటి వరకూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు రెండు నామినేషన్లు, పట్టభద్రుల ఎమ్మెల్సీకి 6 నామినేషన్లు అందాయన్నారు. జిల్లాలో పట్టభద్రుల ఎన్నికకు 84 కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 33 కేంద్రాలు, స్థానిక సంస్థల ఎన్నికకు 3 కేంద్రాలు ఎంపిక చేశామన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలన్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక విధానంలో జరిగే ఎన్నికలలో ఓటు వేసే విషయంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుకు పరిమితి లేదని, అయితే ప్రతి అభ్యర్థి ప్రత్యేక బ్యాంకు ఖాతా తెరవాల్సి ఉంటుందన్నారు. అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతాయని ఆశిస్తున్నామన్నారు. అయినప్పటికీ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్వో గాయత్రీ దేవి, డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ రవిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రి తాత పక్కీరప్ప 22వ రథోత్సవం



పామిడి ఫిబ్రవరి 17 మనం న్యూస్ స్థానిక మండల పరిధిలోని వంక రాజు కాల్వ గ్రామంలోనీ పెన్నప్ప గుడి దగ్గర వెలసిన ఏర్రితాత 22వ రతోస్తవం సందర్భంగా వృషబాలా రాతి దూలం పోటీలు నిర్వహించారు ఇందుకు ముఖ్య అతిథులుగా మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ పెమ్మాక చెన్నకేశవ రెడ్డి మరియు.పామిడి ఎస్ ఐ చాంద్ బాషా .ముఖ్య అతిథులుగా హాజరయ్యారు విరు ఇరువురు కలిసి వృషాబాలకు పూజచేసి లాగుడు పోటీలు ప్రారంభించారు ఎస్ ఐ చాంద్ బాషా మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా మంచికి వస్తాము అంతేకాని అసాంఘిక కార్యకలాపాలకు పలుపడకుండా నడుచు కొనవలెను సూచించారు .ఈకార్యక్రమానికి వైఎస్సార్సీపీ నాయకులు యూత్ ప్రధాన కార్యదర్శి సూరి ఈశ్వర్రెడ్డి సర్పంచులు. రాము నరసింహ పరమేశ్వర్.మరియు కార్యకర్తలు హుస్సేన్ మల్లేష్ హాజరయ్యారు

## సూరన్న కార్యాలయంలో ప్రతిరోజు అన్నదానం!



ధర్మవరం. ఫిబ్రవరి 17 మనం న్యూస్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి నేత గోనుగుంట్ల సూర్యనారాయణ క్యాంపు కార్యాలయంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణ శివార్లలోని తన వ్యక్తిగత కార్యాలయంలో ప్రతిరోజు ప్రజలకు ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. చుట్టుప్రక్కల గ్రామీణ ప్రాంతాలనుండి పట్టణానికి వచ్చే వారు, పట్టణంలోని పేదలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారురెండేళ్ల క్రితం దేశవ్యాప్తంగా కరోనా సంభవించి పేదల బ్రతుకులు దుర్భరం అయ్యాయన్నారు.వివిధ పనుల నిమిత్తం పట్టణానికి విచ్చేయువారు ఆర్థిక ఇబ్బందుల కారణంగా హోటళ్లకు వెళ్లలేక పస్తులుంటున్నారన్నారు.ప్రజల ఇబ్బందులు గమనించి తాను తన క్యాంపు కార్యాలయంలో పేదలకు ప్రతిరోజు భోజన వసతి కల్పించడానికి నిర్ణయించానన్నారు.ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి నుండి సాయంకాలం 4 గంటల వరకూ ఉచిత భోజనం అందించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని అయన కోరారు.అనంతరం అయన బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొని ధర్మవరం నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలపై చర్చించారు.వివిధ గ్రామాల్లో అర్హులైన వారి పింఛన్లు తొలగించిన ప్రక్రియను వరదాపురం సూరి దృష్టికి కార్యకర్తలు తీసుకు వచ్చారు. స్పందించిన వరదాపురం సూరి తొలగించిన ఫించన్లపై తాను కోర్టును ఆశ్రయించి తద్వారా పునరుద్దరణ చేయిస్తానన్నారు. తొలగించబడిన పింఛన్లకు సంబందించిన ఆధారాలు సేకరించి తన కార్యాలయ సిబ్బందికి అందజేయాలని అయన కార్యకర్తలకు సూచించారు. బత్తలపల్లి మండలంలోని పలు గ్రామాలలో గత మూడు సంవత్సరాలుగా వైస్సార్సీపీ నేతల ప్రోద్బలంతో అర్హులైన వారి పింఛన్లు తొలగించడంతో న్యాయవ్యవస్థ ద్వారా గత వారంలో అర్హులకు న్యాయం చేసామన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గం బిజెపి కన్వీనర్ సుదర్శన రెడ్డి, నాయకులు గొట్లూరు చంద్ర, డిష్ రాజు, అరవిందరెడ్డి, తుంపర్తి పరమేష్ , నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.


## నేటినుంచి హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



అమరాపురం,ఫిబ్రవరి 17,మనంన్యూస్: నేడు శనివారం నుంచి అమరాపురం మండలంలోని ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం, 18న శనివారం మహాశివరాత్రి,19న ఆదివారం భానుపల్లకి ఉత్సవం,20న సోమవారం అగ్నిగుండ మహోత్సవం,21న మంగళవారం సిడిమాను ఉత్సవం,22న బుధవారం స్వామి వారి చిన్న రథోత్సవం,23న గురువారం స్వామి వారి బ్రహ్మ రథోత్సవం,24న శుక్రవారం వసంతోత్సవం,25న శనివారం శయనోత్సవం కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహిస్తారు.స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు దేవాలయం ఇఓ నాగేంద్రప్రసాద్ రావు, ఆలయకమిటి చైర్మన్ మంజునాథ్,స్థానిక సర్పంచ్ తిప్పేస్వామిలు తెలిపారు. స్వామివారి జాతరలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలకు చోటులేకుండా నడకశిర సిఐ ఎం.సురేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వరులు, నియోజకవర్గంలోని ఎస్ఐలు,ఏఎస్ఐలు,హెడ్కానిస్టేబుళ్ళు, మహిళా పోలీసులు,స్పెషల్ పార్టీ పోలీసు,పోలీసు కానిస్టేబుళ్ళు,హోం గార్డులు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ సురేష్ బాబు తెలి పారు.భక్తుల సౌకర్యార్థం ఏపిఎస్ఆర్టీసీ మడకశిర డిపో,హిందూపురం, కళ్యాణదుర్గం ,అనంతపురం,తదితర డిపోలనుంచి ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపాడు.వారం రోజులుగా జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్,సర్పంచులు కోరారు.

## హేమావతి శ్రీ సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు గట్టి పోలీసు బందోబస్తు

### - సీఐ సురేష్ బాబు



మడకశిర,ఫిబ్రవరి 17,మనంన్యూస్:అమరాపురం మండలంలోని ప్రసిద్ధిగాంచిన శైవక్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు మడకశిర సిఐ ఎం.సురేష్ బాబు తెలిపారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హేమావతిలో వారం రోజులుగా వైభవంగా జరిగే శ్రీ సిద్దేశ్వర స్వామివారి జాతరమహోత్సవంను జయప్రదం చేసేొదుకు భక్తులు అన్నివిధాలుగా సహకరించాల్సిందిగా ఆయన కోరారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా ఎస్ఐలు,ఏఎస్ఐలు,హెడ్ కానిస్టేబుళ్ళు,స్పెషల్ పార్టీ పోలీసులు,మహిళా పోలీసులు,పోలీసు కానిస్టేబుళ్ళతో గట్టి బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనుమానాలు ఉన్నచోట ముందు జాగ్రత్తలో భాగంగా ప్రత్యేక పోలీసు నిఘా ఉంచినట్లు సిఐవివరించారు.



















# హైదరాబాద్‌లో 7 లీగ్ మ్యాచ్‌లు..

హైదరాబాద్: క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 16వ సీజన్ షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 31 నుంచి ఈ పొట్టి క్రికెట్ సంగ్రామం మొదలుకా నుంది. లీగ్ దశలో 10 జట్ల మధ్య.. మొత్తం 70 మ్యాచ్‌లు జరుగుతాయి. కరోనా కారణంగా మూడేళ్ల పాటు హైదరాబాద్‌లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరగలేదు. ఇప్పుడు పరిస్థితులు చక్కబడడంతో మళ్లీ.. అన్ని ఫ్రాంచైజీల సొంత మైదానాల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఈసారి హైదరాబాద్‌లో మొత్తం ఏడు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఏప్రిల్ 2న ఆదివారం హైదరాబాద్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగే మ్యాచ్ ద్వారా లీగ్‌ను ప్రారంభించనుంది సన్‌రైజర్స్. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని మ్యాచ్‌ల వివరాలు చూద్దాం.

**తేదీ ప్రత్యర్థి**


ఏప్రిల్ 2 (ఆదివారం 3.30) రాజస్తాన్ రాయల్స్
ఏప్రిల్ 9 (ఆదివారం 7.30) పంజాబ్ కింగ్స్
ఏప్రిల్18 (మంగళవారం 7.30) ముంబై ఇండియన్స్
ఏప్రిల్ 24 (సోమవారం 7.30) ఢిల్లీ క్యాపిటల్స్ మే 4 (గురువారం 7.30) కోల్‌కతా నైట్‌రైడర్స్ మే 13 (శనివారం 3.30) లక్నో సూపర్ జెయింట్స్ మే 18 (గురువారం 7.30) బెంగళూరు రాయల్ ఛాలెంజర్స్

**లీగ్ దశలో హైదరాబాద్ జట్టు..**




గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లతో హైదరాబాద్‌లో మ్యాచ్‌లు లేవు. ఈ నేపథ్యంలో లీగ్ దశ మ్యాచ్‌లో ఉప్పల్ స్టేడి యంలో ఎంఎస్ ధోనీని చూసే అవకాశం లేదు.













## ప్రేమ కథా చిత్రాలంటే ఇష్టం..

### అలాంటి వాటిల్లో నటించాలని ఉంది: కృతి సనన్



బాలీవుడ్‌లో వరుసగా స్టార్ హీరో సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది కృతి సనన్. ప్రస్తుతం ప్రభాస్ సరసన 'ఆదిపురుష్' సినిమాలో నటిస్తోంది. ప్రభాస్ అభిమానుల తో పాటు సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్న ఆ సినిమా గురించి తాజాగా ఈ అమ్మడు ముచ్చ టించింది.ఈ సినిమా కోసం ఉత్సాహంగా ఎదురుచూస్తున్నట్లు తెలిపిన కృతి.. ''ఆదిపురుష్' సినిమా జూన్ 16న విడుద లవుతుంది. సినిమా చూశాక దేశమంతా అలాగే భావిస్తుంది'' అని అన్నారు. తనకు అలాంటి సినిమాలంటేఇష్టమని తెలిపింది. ''నేను స్వచ్ఛమైన ప్రేమకథను చేయాలనుకుంటున్నాను.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sri Vari Printers, D.No: 13-7-954/C1, Korlagunta, Tirupathi-517501, Chittor District (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.